


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 17 సంచిక : 179 | 07-08-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

# బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు.

- తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?
- 42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?
- మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సీఎం రేవంత్
- ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం
- బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి

వివరాలు 6లో..





సబితా ఇంద్రారెడ్డికి రేవంత్‌రెడ్డి

## వెంటనే క్షమాపణలు చెప్పాలి

- సబిత పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు దారుణం అంటూ హరీశ్ ఆగ్రహం
- మహిళా శాసనసభ్యురాలి పట్ల దౌర్జన్యం సిగ్గుచేటని వ్యాఖ్య

వివరాలు 2లో..

ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామన్న హరీశ్‌మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



ప్రజలను భ్రమ పెట్టేందుకే

## ఢిల్లీలో ధర్నాలు

కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు

వార్త 2లో

కాంగ్రెస్ ధర్నా బీసీల కోసం కాదు...

# ముస్లింల కోసం

- బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా
- కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ మాట తప్పిందన్న బండి సంజయ్
- ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర చేస్తోందని మండిపాటు

వివరాలు 2లో..

బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ధర్నాపై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ చేస్తున్న ధర్నా బీసీల కోసం కాదని... ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందని విమర్శించారు.





పేజీ 2లో

## రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

అమిత్ షాపై పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి ఊరట

ఝార్?ండ్‌లోని చాయ్‌బాసా కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నేత

కోర్టుకు హాజరవడంతో వెంటనే బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం

2018లో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసు

రాహుల్ రాక సందర్భంగా చాయ్‌బాసాలో కట్టుదిట్టమైన భద్రత



పేజీ 2లో

## భారత్ లాంటి బలమైన మిత్రుడితో బంధం తెంచుకోవద్దు: నిక్కీ హేలీ

టారిఫ్ ల పెంపు వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు హేలీ హితవు

## బీసీ బిల్లుకు డీఎంకే ఎంపీ మద్దతు

ఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

బీసీ రిజర్వేషన్లు 42శాతం కేంద్రప్రభుత్వం అమలు చేయాలని కాంగ్రెస్ నేతలు బుధవారం జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు డీఎంకే ఎంపీ కనిమొళి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ వేదికగా కనిమొళి మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్‌చేశారు. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళినాడులో 69శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని ఉద్ఘాటించారు. డీఎంకే ఎంపీ కనిమొళి. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెం చాలని డిమాండ్ ఉందని గుర్తుచేశారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏకైక రాష్ట్రం తమిళనాడు అని నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్లు పెంపునకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు డీఎంకే పూర్తి మద్దతు ఇస్తోందని ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందని ఎంపీ కనిమొళి పేర్కొన్నారు.

కర్తవ్యభవన్‌ను ప్రారంభించిన

# ప్రధాని మోదీ

ఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

దేశ రాజధాని ఢిల్లీలో ఉమ్మడి కేంద్ర సచివాలయ ప్రాజెక్టు కింద మొత్తం 10 కార్యాలయ భవనాల నిర్మాణాన్ని 22 నెలల్లో పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రక టించింది. వాటిలో మొదటిదైన కర్తవ్య భవన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారం ప్రారంభించారు. కేంద్ర పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మీడియాకు ఈ విషయాన్ని వెల్లడించారు. సీసీఎస్–3గా పరిగణిస్తున్న కర్తవ్య భవన్‌లోకి కేంద్ర హోంశాఖ, విదేశీ వ్యవహారాల శాఖ, పెట్రోలియం శాఖలతోపాటు ప్రధానమంత్రికి ముఖ్య శాస్త్ర వ్యవహారాల సలహాదారు కార్యాలయాలు తరలివెళ్లనున్నాయి. 2019లో ప్రారంభించిన సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో సిద్ధమైన మొదటి భవనమిదే. ప్రస్తుతం శాస్త్రి భవన్, కృషి భవన్, నిర్మాణ్ భవన్, ఉద్యోగ్ భవన్‌లలో ఉన్న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు సీసీఎస్ ప్రాజెక్టు కింద నిర్మితమయ్యే నూతన భవనాల్లోకి క్రమంగా మారిపోతాయి. అన్ని కార్యాలయాలు కొత్త భవనాల్లోకి మారిన తర్వాత పాత భవనాల కూల్చివేతకు టెండర్లు పిలువనున్నట్లు సమాచారం.



# బీసీ రిజర్వేషన్లను ఆమోదించేంత వరకు పోరాటం ఆగదు

**అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై మోదీ ఒత్తిడి తెచ్చారనేది మా అనుమానం**

**తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయన్న రేవంత్**

**రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకలేదని విమర్శ**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

రాహుల్ గాంధీ ఆశయం మేరకు తమ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ బిల్లు తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లును అసెంబ్లీలో పాస్ చేశామని చెప్పారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా తెలంగాణలో కులగణన జరిగిందని అన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన జరగాలని భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని గుర్తు చేశారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న బీసీ ధర్నాలో ప్రసంగిస్తూ రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్నాయని రేవంత్ అన్నారు. రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇచ్చేందుకు ఆమె అపాయి ంట్‌మెంట్ కోరామని... అయితే, రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ దొరకలేదని చెప్పారు. తమకు అపాయింట్‌మెంట్ ఇవ్వొద్దని రాష్ట్రపతిపై ప్రధాని మోదీ ఒత్తిడి తెచ్చారనేది తమ అనుమానమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. రిజర్వేషన్ బిల్లుకు మోదీ మద్దతు ఇవ్వకపోతే... మోదీని గద్దె దించి, రాహుల్ ను ప్రధాని చేసుకుని... బీసీ రిజర్వేషన్లను సాధించుకుంటామని అన్నారు.

# సబితా ఇంద్రారెడ్డికి రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలి

**సబిత పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు దారుణం అంటూ హరీశ్ ఆగ్రహం**

**మహిళా శాసనసభ్యురాలి పట్ల దౌర్జన్యం సిగ్గుచేటని వ్యాఖ్య**

**ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామన్న హరీశ్**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి


మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరు పట్ల మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంది రమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ ఒక మహిళా శాసనసభ్యురాలి పట్ల ఇంత దారుణంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. సాక్షాత్తు ఒక మంత్రి సమక్షంలో సబితపై కాంగ్రెస్ నేతలు గూండాల మాదిరి వ్యవహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతుంటే... పోలీసులు వారితో కలిసి సబితపై దౌర్జన్యానికి పాల్పడటం దారుణమని అన్నారు. సబిత పట్ల అమర్యాదగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని అన్నారు. రౌడీ మూకల దాడులకు బీఆర్ఎస్ పార్టీ భయపడదని చెప్పారు. ప్రజాక్షేత్రంలో మీ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని అన్నారు.

# ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో ధర్నాలు

**కాంగ్రెస్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటు విమర్శలు**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బీసీల రిజర్వేషన్ల బిల్లు కోసం ప్రజలను భ్రమ పెట్టేందుకే ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా పేరుతో నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సామాజిక తెలంగాణ అంటే ఢిల్లీకి వెళ్లి వట్టిగా ధర్నాలు చేయడం కాదని విమర్శలు చేశారు. బుధవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో జాగృతి జెండాను కవిత ఆవిష్కరించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్‌లో ముస్లింలు ఉండవద్దని ముందు నుంచి బండి సంజయ్ మాట్లాడుతునే ఉన్నారని చెప్పుకొచ్చారు. బీజేపీ బీసీలను మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రతి ఒక్క పార్టీతో జై తెలంగాణ అనిపించామని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అని ఎందుకు అనడం లేదని ప్రశ్నించారు. బీసీల కోసం తాము హైదరాబాద్‌లో 72గంటల పాటు దీక్ష చేశామని ఉద్ఘాటించారు. కోర్టు నుంచి తమకు పర్మిషన్ రాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో దొంగ దీక్షలు చేయడం కాదని, నిజమైన దీక్షలు చేయాలని హితవు పలికారు ఎమ్మెల్సీ కవిత. జాగృతిలోకి వచ్చేందుకు చాలామంది రెడీగా ఉన్నారని.. తమకు అన్నివర్గాల మద్దతు వస్తోందని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. బీసీల కోసం కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు చిత్తశుద్ధితో పని చేయటం లేదని మండిపడ్డారు. బీసీల కోసం జాగృతి కార్యాచరణ సిద్ధం చేస్తుందని ప్రకటించారు. ముస్లిం రిజర్వేషన్లపై బండి సంజయ్ మాట్లాడకపోతేనే విచిత్రమని ఎద్దేవా చేశారు. బీసీ రిజర్వేషన్‌లపై కాంగ్రెస్ ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని, అన్ని పార్టీల నాయకులకు లేఖలు రాయాలని సూచించారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ తీసుకొని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లాలనీ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమం సమయంలో కేసీఆర్ చెప్పినట్లుగా, వారి బాటలో తెలంగాణ జాగృతి ముందుకు వెళ్లిందని ఉద్ఘాటించారు. జయశంకర్ సార్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటించామని చెప్పుకొచ్చారు. తెలంగాణ చూడకుండానే జయ శంకర్ సార్ దూరం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. జయ శంకర్ సార్ జయంతి సందర్భంగా జాగృతి ఫౌండేషన్ డే జరుపుకుంటున్నామని తెలిపారు. సామాజిక తెలంగాణ కోసం పాటుపడాలని జయశంకర్ సార్ అనేక సార్లు చెప్పారని గుర్తుచేసుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్నివర్గాల వారికి సమన్యాయం జరగాలని జయశంకర్ సార్ చెప్పే వారని పేర్కొన్నారు.



# రాహుల్ గాంధీకి బెయిల్ మంజూరు

**అమిత్ షాపై పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి ఊరట**

**ఝార?ండ్‌లోని చాయ్‌బాసా కోర్టుకు హాజరైన కాంగ్రెస్ నేత**

**కోర్టుకు హాజరవడంతో వెంటనే బెయిల్ మంజూరు చేసిన న్యాయస్థానం**

**2018లో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసు**

**రాహుల్ రాక సందర్భంగా చాయ్‌బాసాలో కట్టుదిట్టమైన భద్రత**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో దాఖలైన పరువునష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి బుధవారం ఝార?ండ్‌లోని చాయ్‌బాసా ఎంపీ-ఎమ్మెల్యే కోర్టుకు ఆయన హాజరయ్యారు. రాహుల్ గాంధీ హాజరు అనంతరం న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. 2018లో చాయ్‌బాసాలో జరిగిన ఓ బహిరంగ సభలో అప్పటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రతిష్ఠకు భంగం కలిగించేలా రాహుల్ గాంధీ వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ ప్రతాప్ కుమార్ అనే వ్యక్తి ఈ కేసు దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రత్యేక న్యాయస్థానం, రాహుల్ గాంధీ వ్యక్తిగ తంగా హాజరు కావాలని గతంలో ఆదేశాలు జారీ చేసింది. వాస్తవానికి జూన్ 26న హాజరు కావాల్సి ఉండగా, ఇతర కార్యక్రమాల కారణంగా తేదీని మార్చాలని రాహుల్ తరఫు న్యాయవాది ఝార?ండ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దాంతో ఆగస్టు 6న హాజరుకావాలని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు రాహుల్ గాంధీ ఈరోజు విచారణకు హాజరయ్యారు. కాగా, ఝార?ండ్ మాజీ సీఎం శిబు సోరెన్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ ఇప్పటికే రాష్ట్రానికి వచ్చారు. అంత్యక్రియల అనంతరం ఆయన రాంచీ నుంచి హెలికాప్టర్‌లో చాయ్‌బాసాకు చేరుకున్నారు. రాహుల్ రాక నేపథ్యంలో అధికారులు టాటా కాలేజ్ గ్రౌండ్‌లో ప్రత్యేక హెలిప్యాడ్ ఏర్పాటు చేసి, కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. బెయిల్ మంజూరు కావడంతో ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగనుంది.

# కాంగ్రెస్ ధర్నా బీసీల కోసం కాదు... ముస్లింల కోసం

**బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా**

**కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ మాట తప్పిందన్న బండి సంజయ్**

**ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర చేస్తోందని మండిపాటు**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ధర్నాపై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ చేస్తున్న ధర్నా బీసీల కోసం కాదని... ముస్లింలకు 100 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకే జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తోందని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ పై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని బండి సంజయ్ అన్నారు. మైనార్టీ ఓట్ల కోసం ముస్లిం డిక్లరేషన్ ను అమలు చేయాలనుకుంటోందని విమర్శించారు. బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తోందని అన్నారు. కాంగ్రెస్ కు బీసీలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు 5 శాతం పెంచి, ముస్లింలకు అదనంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించే కుట్ర కాంగ్రెస్ చేస్తోందని సంజయ్ మండిపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే బిల్లుకు తాము మద్దతిస్తామని... లేకపోతే బిల్లును అడ్డుకుంటామని చెప్పారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎప్పుడైనా బీసీని ప్రధాని చేసిందా? అని ప్రశ్నించారు. ఉమ్మడి ఏపీలో 48 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా? అని అడిగారు. కేంద్రంపై నెపం మోపి బీసీ రిజర్వేషన్ల నుంచి తప్పుకోవాలని కాంగ్రెస్ చూస్తోందని విమర్శించారు. బెంగాల్, బీహార్, యూపీ తరహాలో తెలంగాణలోనూ కాంగ్రెస్ కనుమరుగు అవుతుందని జోస్యం చెప్పారు.

# భారత్ లాంటి బలమైన మిత్రుడితో బంధం తెంచుకోవద్దు: నిక్కీ హేలీ

**టారిఫ్ ల పెంపు వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు హేలీ హితవు**

**భారత్ కంటే చైనానే రష్యా నుంచి ఎక్కువగా చమురు కొనుగోలు చేస్తోందన్న హేలీ**

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

చైనాకు 90 రోజుల మినహాయింపు ఇస్తూ భారత్ పై టారిఫ్ లు విధించడం సరికాదని వ్యాఖ్య భారత్ లాంటి బలమైన మిత్రుడితో బంధాన్ని తెంచుకోవద్దంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు నిక్కీ హేలీ హితవు పలి కారు. భారత సంతతికి చెందిన నిక్కీ హేలీ సౌత్ కరోలినా రాష్ట్రానికి గవర్నర్ గా సేవలందించారు. రిపబ్లికన్ నేత అయిన హేలీ.. గతేడాది జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో పోటీ కోసం ప్రయత్నించారు. అయితే, చివరకు బరిలో నుంచి తప్పుకొని ట్రంప్ కు మద్దతిచ్చారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ యుద్ధానికి పరోక్షంగా సాయపడుతోందంటూ భారత్ పై ట్రంప్ అక్కసు వెళ్లగక్కుతున్నారు. చమురు కొనుగోళ్లు ఆపకుంటే భారీ మొత్తంలో టారిఫ్ లు విధిస్తానని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో నిక్కి హేలీ స్పందిస్తూ.. భారత్ లాంటి బలమైన మిత్రుడితో విభేదాలు వద్దని ట్రంప్ కు హితవు పలికారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలలో భారత్ కంటే చైనానే ముందు ఉంటుందని గుర్తుచేశారు. అలాంటి చైనాపై విధించిన టారిఫ్ లకు 90 రోజుల విరామం ప్రకటించిన ట్రంప్.. భారత్ పై మాత్రం టారిఫ్ ల మీద టారిఫ్ లు విధిస్తాననడం సరికాదని హేలీ అభిప్రాయపడ్డారు. 'రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయకూడదు కానీ, చైనా చేయొచ్చా?' అంటూ హేలీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

# మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సే : జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట,

వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని, కేసీఆరే మళ్లీ సీఎం అవుతారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం నివేదిక, ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నాపై మాజీమంత్రి జగదీష్ రెడ్డి స్పందించారు. అది కాళేశ్వరం కమీషన్ రిపోర్ట్ కాదు.. కాంగ్రెస్, బీజేపీల ఆరోపణల చిట్టా అని విమర్శించారు. అసలు కమీషన్ రిపోర్ట్ తొక్కిపెట్టి కాంగ్రెస్ సొంత కథలు అల్లుతోంది. కాళేశ్వరమే తెలంగాణాకు జీవ ధార. మళ్ళీ కేసీఆర్ వస్తాడు కాళేశ్వరం నీరు అందిస్తారు. మోదీ, చంద్రబాబు డైరెక్షన్‌లో కేసీఆర్‌ను బద్నాం చేయాలని కుట్ర చేస్తున్నారు. కాళేశ్వరం నివేదిక పేరుతో కాంగ్రెస్ మోసపూరిత ప్రచారం చేస్తోంది. కాళేశ్వరం నీళ్ళ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు పోరాటానికి సిద్ధమౌతున్నారు. బనకచర్ల కోసమే కాళేశ్వరాన్ని పండబెడుతున్నారు. కాళేశ్వరం కుట్రలపై శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం అని జగదీశ్ రెడ్డి తేల్చిచెప్పారు. అరెస్టులు ఉండొచ్చని చిల్లర ప్రచారం చేస్తున్నారు.. ఈ బెదిరింపులకు భయపడేది లేదు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ చిల్లర ప్రయత్నం చేస్తోంది. డైవర్షన్ పాలిటిక్స్‌తో విషప్రచారం చేసి మరోసారి ప్రజల్ని మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తుంది. బీసీ రిజర్వేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తుంది. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఓట్లు వేయించుకుని జంతరమంతర్ వద్ద ధర్నా పేరుతో కాంగ్రెస్ పార్టీ వేషాలు వేస్తుంది. అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలమై కప్పిపుచ్చుకునేందుకు నాటకాలు ఆడుతుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు.



# అందాల పోటీలు పెట్టడం కాదు

**స్త్రీలను గౌరవించండి : మెతుకు ఆనంద్**

హైదరాబాద్,

అందాల పోటీలు పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదు.. ముందు స్త్రీలు, మహిళా ప్రతినిధులను గౌరవించడం నేర్చుకోండి అని కాంగ్రెస్ నేతలను మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బాలాపూర్‌లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశపూర్వకంగా అవమానించడం విచారకరం అని ఆయన పేర్కొన్నారు. తన నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రా రెడ్డి.. ప్రోటోకాల్ పాటించకుండా ఓడిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని వేదిక మీద కూర్చోబెట్టి, తనకు చోటు లేకపోవడంతో అధికారిక కార్యక్రమంలో ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించినందుకు గాను స్థానిక ఎమ్మెల్యే, అందులోనూ మహిళా ఎమ్మెల్యే అని కూడా చూడకుండా కాంగ్రెస్ కార్యకర్తలు సబితా ఇంద్రారెడ్డి మీదకు దూసుకురావడం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు దక్కుతున్న గౌరవానికి నిదర్శనం అని మెతుకు ఆనంద్ పేర్కొన్నారు. ఒక ఆడబిడ్డకు ఇంత అవమానం జరుగుతుంటే చూసి చూడనట్టు వ్యవహరించిన బాధ్యతరహిత మంత్రి శ్రీధర్ బాబు అని ఆనంద్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే అని చూడకుండా గతంలో కూడా నిండు సభలో కించపరిచారు. రాజ్యాంగపరమైన నియమాలకు అనుగుణంగా, సబితా ఇంద్రారెడ్డికి పూర్తి భద్రత కల్పించాల్సిన పోలీసులు కాంగ్రెస్ నాయకులకు భయపడి రక్షణ కల్పించలేకపోయారు. ప్రభుత్వం తరపున జరిగే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సైతం గాంధీ భవన్‌లో జరిగే రాజకీయ కార్యక్రమంలాగా కాంగ్రెస్ పార్టీ మార్చేసిందని ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం నాడు మాట్లాడుతూ.. అవకాశం వస్తే ఆడవారు ఏ రంగంలోనైనా రాణిస్తారని, రాజకీయాల్లోకి మహిళలు కూడా రావాలని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ముందు మీరు మహిళలను గౌరవించండి. రాష్ట్రంలో అసెంబ్లీ సాక్షిగా, టీవీ చర్చా కార్యక్రమాల్లో, మీడియా సమావేశాల్లో మహిళల హుందాతనానికి భంగం కలిగించేలా మీరు వ్యాఖ్యానిస్తుంటే, మీ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు మిమ్మల్ని అనుసరిస్తూ.. మహిళలను ప్రత్యక్షంగా వేదికలపైన సైతం కించపరుస్తూ శునకానందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# సంక్షేమ పథకాలపై సుప్రీంకోర్టు కీలకతీర్పు

న్యూఢిల్లీ,

సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోను వినియోగించే విషయంలో సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది. ఇదే అంశంపై మద్రాస్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తోసిపుచ్చుతూ తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి భారీ ఊరట కల్పించింది. జులై 31న ఇచ్చిన తన ఉత్తర్వులో సంక్షేమ పథకాల్లో ప్రస్తుత, మాజీ ముఖ్యమంత్రుల ఫొటోలను ఉపయోగించకూడదని డీఎంకే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ అయిన ఏఐఏడీఎంకే నాయకుడు సీవీ షణ్ముగంకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్ వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం రూ.10 లక్షల జరిమానా విధించింది. తమిళనాడు సంక్షేమ పథకాలలో ముఖ్యమంత్రి పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్ సరికాదని, చట్టపరమైన ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు సీవీ షణ్ముగం సంక్షేమ పథకాల్లో సీఎం ఫొటోలను వినియోగించకుండా ఉత్తర్వులు ఇవ్వాలంటూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన కోర్టు.. కొత్తగా తీసుకురానున్న సంక్షేమ పథకాల్లో ప్రస్తుతం జీవించి ఉన్న నాయకుల పేర్లు వాడొద్దని.. పథకాలపై ప్రచారం చేసుకునే సమయంలో మాజీ సీఎంల ఫొటోలు, పార్టీ జెండాలను ఉపయోగించకుండా నిషేధం విధించింది. దీన్ని సవాల్ చేస్తూ తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై విచారించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఎన్నో రాష్ట్రాల్లో నాయకుల పేర్లతో పథకాలు ప్రవేశపెట్టారని.. దీనిపై ఎలాంటి న్యాయపరమైన నిషేధాజ్ఞలు లేవని ధర్మాసనం ఎదుట తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయంలో పిటిషనర్‌కు ఆందోళన ఉంటే.. అన్ని పార్టీలకు చెందిన రాజకీయ నేతలతో ఉన్న పథకాలను ఎందుకు సవాల్ చేయలేదని ప్రశ్నించింది. పలు పథకాలకు ప్రధాని, రాష్ట్రపతి, ప్రధాన న్యాయమూర్తుల ఫొటోలు ఉపయోగించుకోవచ్చని సుప్రీం గతంలో అనుమతి ఇచ్చిందని.. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని.. రాజకీయ పోరాటాల కోసం కోర్టులను వేదికలు చేసుకోవద్దంటూ హెచ్చరిస్తూ పిటిషనర్‌కు రూ.10లక్షల జరిమానా విధించింది.

# సృష్టి ఫెర్టిలిటీ కేసులో 17 మంది అరెస్టు

హైదరాబాద్,

గోపాలపురం సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ కేసులో తాజాగా 6 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, వారిని రిమాండ్‌కు తరలించారు. ఇప్పటివరకు మొత్తం 17 మందిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సమాచారం. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, ఏజెంట్లు ముఖ్యంగా మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ నమ్రతపై ఒక్క గోపాలపురం పోలీస్ స్టేషన్‌లోనే 8 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆమెతో పాటు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ విద్యులతను కూడా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లు ఫ్రీజ్ చేశారు. ఈ ఖాతాల్లో కోట్ల రూపాయల నగదు జమై ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతం మరికొన్ని ఖాతాలను కూడా గుర్తించే పనిలో ఉన్నారు. ఇప్పటివరకు దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ ద్వారా 70కి పైగా భార్యాభర్తలు %×ఎఫ్%చికిత్స కోసం వచ్చి, సరోగసి పేరుతో మోసపోయారని పోలీసులు వెల్లడించారు. సృష్టి ఫెర్టిలిటీ హాస్పిటల్ డాక్టర్ నమ్రత తోపాటు మరికొందరూ చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడ్డట్లు పక్కా ఆధారాలు లభించాయి. గోపాలపురం పోలీసులు మరోసారి సృష్టి హాస్పిటల్‌కి వెళ్లి కీలక డాక్యుమెంట్లు, రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇవి కేసుకు మద్దతుగా కీలక ఆధారాలుగా మారనున్నాయి. అలాగే, ఈ రోజు మరో కొన్ని అరెస్టులు జరగవచ్చని సమాచారం. నిందితుల జాబితా ఇంకా పెరిగే అవకాశం ఉంది. పోలీసులు డాక్టర్ నమ్రత అనుబంధంగా ఉన్న ఇతర హాస్పిటళ్లను, ఆసుపత్రుల్లోని కార్యకలాపాలను పరిశీలిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బును వేరే అకౌంట్లలోకి మళ్లించి ఉండే అవకాశం ఉన్నందున ఆ దిశగా విచారణ జరుగుతోంది. ఈ కేసు కేంద్రం దృష్టికి వెళ్లే అవకాశం కూడా ఉంది. ఎందుకంటే.. చిన్నారుల అక్రమ రవాణా వంటి విషయాల్లో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించనున్నాయి.

# తెలంగాణ రాష్ట్ర సాధనే ఊపిరిగా బతికిన జయశంకర్‌సార్

## ఆయన సేవలను ఎప్పటికీ వెలకట్టలేః హరీశ్‌రావు



**హైదరాబాద్,**

జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా, ఏకైక ఎజెండాగా బతికిన మహనీయుడు జయశంకర్ సార్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు కొనియాడారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన కృషి ఎప్పటికీ వెలకట్టలేమని పేర్కొన్నారు. నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక, తెలంగాణ ముద్దుబిడ్డ, సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు. భవిష్యత్ తరాలకు జయశంకర్ స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో వారి జీవిత విశేషాలను పాఠ్యపుస్తకాల్లో మాజీ సీఎం కేసీఆర్ చేర్పించారని గుర్తుచేశారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ, భూపాలపల్లి జిల్లాలకు వారి పేరు పెట్టడంతో పాటు, ఏటా ఆయన జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించేలా నిర్ణయించారని తెలిపారు. జయశంకర్ సార్.. ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని వారి మార్గంలో పయనించడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### మహిళా ప్రతినిధి పట్ల పోలీసు చర్యలు బాధాకరం : హరీశ్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు రోజురోజుకు దిగిజారిపోతున్నాయని, మొట్టమొదటి మహిళా హోంమంత్రి, సీనియర్ శాసన సభ్యురాలు అయిన సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటూ మహిళా సభ్యురాలి పట్ల ఇంత కర్కశంగా, అవమానకరంగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడమే సబిత చేసిన తప్పా? మంత్రి సమక్షంలోనే కాంగ్రెస్ నాయకులు వీధి రౌడీలుగా బెదిరింపులకు పాల్పడుతుంటే అడ్డుకోవాల్సిన పోలీసులు వారితో కలిసి మహిళా ఎమ్మెల్యేపై దౌర్జన్యానికి పాల్పడడం దుర్మార్గమన్నారు. సబితపై అనుచితంగా, అమర్యాదగా ప్రవర్తించిన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. హోంమంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కోరారు.

# బీసీలను మోసం చేసేందుకు కాంగ్రెస్ డ్రామాలు : ఎంపీ వద్దిరాజు



**న్యూఢిల్లీ,**

బీసీలను రిజర్వేషన్ల పేరుతో మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ పార్టీ పూనుకున్నదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేసే విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అలవికాని హామీలిచ్చి తెలంగాణలో అధికారంలోకి వచ్చింది అని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేక దిక్కుతోచని స్థితిలో రేవంత్ రెడ్డి మంత్రిమండలిని, పార్టీ ఎమ్మెల్యేలను, బీసీ సోదరులను వెంటబెట్టుకుని వచ్చి జంతర్ మంతర్ వద్ద డ్రామా చేస్తుండు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధర్నాలు, డ్రామాతో ఏ మాత్రం లాభం లేదు, బీసీలకు ఒరిగేదేమీ ఉండదు అని పేర్కొన్నారు. రాజ్యాధికారంలో మా న్యాయమైన వాటా కోసం, హక్కుల సాధనకు ఇటువంటి ధర్నాలు,ఉద్యమాలు ఎన్నో చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తొలినాళ్లలోనే మహానేత కేసీఆర్ మహిళలు, బీసీలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాలంటూ అసెంబ్లీలో తీర్మానించి కేంద్రానికి పంపారు. బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందంటే, సముచిత గౌరవం దక్కిదంటే అది కేసీఆర్ సుపరిపాలనలోనే అని పేర్కొన్నారు. మోసపు మాటలు చెప్పి, 432 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుండు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మున్నూరు కాపు, ముస్లిం, లంబాడ, రజక, యాదవ్, కుర్మ కులాల వారికి చోటు లేకపోవడం బాధాకరం. రేవంత్ రెడ్డి ఆదరాబాదరాగా బీసీ కులాల కార్పొరేషన్స్ ఏర్పాటు చేసి ఏడాదిన్నర పూర్తయినా కూడా అణా పైస విడుదల చేయలే అని మండిపడ్డారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయడంలో చిత్తశుద్ధి ఉంటే రాహుల్ గాంధీ పార్లమెంటులో గళమెత్తాలి, కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలి. లోకసభ, రాజ్యసభల్లో కలిపి కాంగ్రెస్, ఇండియా కూటమికి 300 మందికి పైగా సభ్యులు ఉన్నారు, కేంద్రాన్ని ఒప్పించి బీసీ బిల్లు పెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుంది, రిజర్వేషన్స్ కు చట్టబద్ధత లభిస్తుంది అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

**హైదరాబాద్,**

తమ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు జిల్లాల నుంచి భారీగా తరలివచ్చి, డైరెక్టరేట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులపై పోలీసులు ఉక్కుపాదం మోపడంపై మండిపడ్డారు. మహిళా కార్మికులందరినీ బలవంతంగా పోలీసు వ్యాన్లలో ఎక్కించి, ఆయా పోలీసు స్టేషన్లకు తరలించారు. పెండింగ్ బకాయిలు చెల్లించకపోవడమే కాకుండా తమను అరెస్టు చేయడంపై మహిళా కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం..? ఇదేనా ప్రజా పాలన? అని వారు ప్రశ్నించారు. బడి పిల్లలకు భోజనం పెట్టే వ్యవస్థను కూడా సరిగ్గా నడపలేని ఈ చేతగాని రేవంత్ సర్కార్ తీరుపై కార్మికులు మండిపడ్డారు.

# ఉత్తరాది రాష్ట్రాలను ముంచెత్తుతున్న వరదలు

## చిక్కుకుపోయిన యాత్రికులు

**ఢిల్లీ,**

హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను ఆకస్మిక వరదలు చుట్టుముడుతున్నాయి. ఉత్తరకాశీ జిల్లాలో జలవిలయం బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా హిమాచల్ ప్రదేశ్‌లో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. హిమాచల్ రాష్ట్ర వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. టాంగ్లింగ్ ప్రాంతంలో కురిసిన వర్షం కారణంగా కిన్నెర్ కైలాష్ యాత్ర మార్గంలో ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ వరదల్లో వందలాది మంది యాత్రికులు పర్వత మార్గంలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. సాహసోపేతమైన ఆపరేషన్ చేపట్టారు. రోప్‌వే సాయంతో దాదాపు 413 మంది యాత్రికులను రక్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. కాగా, రెండు రోజుల నుంచి హిమాచల్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు చాలాచోట్ల కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఈ కారణంగా దాదాపు 450 రోడ్లను అధికారులు మూసివేశారు. ముఖ్యంగా మండి జిల్లా అత్యంత ప్రభావితమైంది. ఇక్కడ దాదాపు 295 రోడ్లు మూసుకుపోయాయి. ఇక సిమ్లాలోని చక్కీమోర్ వద్ద కొండచరియలు విరిగిపడటంతో కీలకమైన చండీగఢ్-సిమ్లా జాతీయ రహదారిని అధికారులు మూసివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉనా, కాంగ్రా, మండి, సిర్మౌర్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆ నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్టీఏ

**జగిత్యాల,**

తమ విధులను సక్రమంగా నిర్వర్తించటానికి కొందరు అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు పక్కా వల పన్ని ఓ అధికారిని పట్టుకున్నారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయబోతున్న ఓ జిల్లా అధికారి లంచం తీసుకుంటూ ఏసీబీక చిక్కారు. జగిత్యాల జిల్లాలో జరిగిన ఘటన వివరాలు.. జిల్లా రవాణాశాఖాధికారి భద్రునాయక్ ఈనెల 31న రిటైర్‌మెంట్ కాబోతున్నారు. అయితే పట్టుకున్న జేసీబీని విడిచిపెట్టేందుకు శశిధర్ అనే వ్యక్తి అధికారిని ఆశ్రయించాడు. ఇద్దరి మధ్య చివరకు రూ. 22 వేలు లంచంగా తీసుకునేందుకు డీటీవో అంగీకారం చేసుకున్నాడు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం జగిత్యాల రవాణాశాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడులు చేశారు. డీటీవో వద్ద లభించిన రూ.22 వేలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

# అదుపు తప్పి నదిలో పడిపోయిన కారు.. ముగ్గురు మృతి

**ఢిల్లీ,**

హిమాచల్ ప్రదేశ్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. సిమ్లాలో ఓ కారు అదుపుతప్పి నదిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిర్గావ్ ప్రాంతానికి చెందిన నలుగురు వ్యక్తులు కారులో వెళ్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో డ్రైవర్ కారుపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో కారు అదుపుతప్పి పబ్బర్ నదిలోకి పడిపోయింది. ఈ ప్రమాదంలో కారులోని ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మృతులను విశాల్ థాకూర్, అభ్య కందియాన్, హిమాన్షుగా గాయపడిన వ్యక్తిని హర్ష్ చౌహాన్‌గా గుర్తించారు. నది నుంచి మృతదేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వేధింపుల కేసులో హెచ్‌డీ రేవణ్ణ పిటిషన్

**బెంగుళూరు,**

జేడీయూ ఎంపీ, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ మనవడు ప్రజ్వల్ రేవణ్ణను లైంగిక వేధింపుల కేసు నుంచి బయటపడేసేందుకు అతడి తండ్రి, జేడీయూ ఎమ్మెల్యే హెచ్‌డీ రేవణ్ణ అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. తన కుమారుడిపై నమోదైన లైంగిక వేధింపుల కేసును కొట్టివేయాలంటూ కర్ణాటక హైకోర్టులో పిటిషన్ వేశాడు. పని మనిషిని లైంగికంగా వేధించాడనే ఆరోపణలతో హసన్ జిల్లాలోని హొలెనరసిపుర పోలీస్‌స్టేషన్‌లో ప్రజ్వల్ రేవణ్ణపై కేసు నమోదైంది. దాంతోపాటు అతడిపై మరో మూడు లైంగిక వేధింపుల కేసులు కూడా నమోదయ్యాయి. వాటిలో ఒక కేసులో ఇటీవల ప్రజాప్రతినిధుల కోర్టు ప్రజ్వల్‌ను దోషిగా తేల్చింది. అతడికి జీవితఖైదు కూడా విధించింది. ఈ నేపథ్యంలో హొలెనరసిపుర పీఎస్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని హెచ్‌డీ రేవణ్ణ హైకోర్టును ఆశ్రయించారు.

# కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

**న్యూఢిల్లీ,**

ఉత్తరాఖండ్ రాష్ట్రం ఉత్తరకాశీ జిల్లాలోని ధరాలీ గ్రామంలో సంభవించిన జలప్రళయంలో ఇండ్లకు ఇండ్లే కొట్టుకుపోయాయి. ఆ ఇండ్ల స్థానంలో భారీగా బురద పేరుకుపోయింది. ప్రళయంలో ఇప్పటికే నలుగురు మరణించారు. దాదాపు 60 మంది గల్లంతయ్యారు. దాంతో గల్లంతైన వారి ఆచూకీ కోసం ఇండియన్ ఆర్మీ గాలిస్తోంది. మంగళవారం క్లౌడ్‌బస్ట్ కారణంగా ఖీర్ గంగా నది ఉప్పొంగింది. దాంతో నది పక్కనే ఉన్న ధరాలీ గ్రామాన్ని వరద ముంచెత్తింది. అకస్మాత్తుగా వచ్చిన వరదతో ఆ గ్రామంలో ఇళ్లకుఇళ్లే కొట్టుకుపోయాయి. పలు ఇళ్లను బురద కప్పేసింది. భారీగా కొండచరియలు విరిగిపడ్డాయి. ఊహించని జలప్రళయంతో ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పరుగులు తీశారు. ఈ విపత్తువల్ల ధరాలీ గ్రామానికి చెందిన దాదాపు 60 మంది గల్లంతయ్యారు. నలుగురు మృతిచెందారు. సమాచారం అందుకున్న ఆర్మీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. గల్లంతైన వారి కోసం గాలిస్తున్నారు. బుధవారం కూడా రెస్క్యూ టీమ్స్ గాలింపులు కొనసాగిస్తున్నాయి.

## ఓటర్ల లిస్టుపై వివరణ ఇవ్వండి : ఈసీకి సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిపిన ఎన్నికల కమిషన్ ఈనెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. 65 లక్షల మందిని ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించినట్టు ప్రకటించింది. దీనిపై సుప్రీంకోర్టు బుధవారంనాడు ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన 65 లక్షల ఓటర్ల వివరాలను ఆగస్టు 9వ తేదీలోగా తమకు సమర్పించాలని ఆదేశించింది. బిహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్‌ను అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ అనే ఎన్‌జీఓ గతంలో సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ముసాయిదా ఓటర్ల జాబితా అనంతరం మరోసారి కోర్టును అశ్రయించింది. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాను ఇచ్చినప్పటికీ ఓటర్ల తొలగింపునకు కారణాలు చెప్పలేదని ఎన్‌జీపీ తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తమ వాదనలు వినిపించారు. దీనిపై న్యాయమూర్తులు సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్, ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం స్పందిస్తూ, తొలగించిన ఓటర్ల జాబితా వివరాలు ఇప్పటికే రాజకీయ పార్టీలకు ఇచ్చినందున ఆ వివరాలను ఎన్‌జీవోకు కూడా అందించాలని ఈసీ తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ప్రస్తుతం జాబితా వివరాలను అందిస్తుందని, ఆ తర్వాత కారణాలను వివరిస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# పెళ్లైన ఐదునెలలకే నవ వధువు ఆత్మహత్య

**న్యూఢిల్లీ,**

కోటి ఆశలతో అత్తింట్లో అడుగుపెట్టిన ఓ మహిళ.. పెళ్లైన ఐదు నెలలకే తనువు చాలించింది. భర్త వేధింపులు తాళలేక బలవన్మరణానికి పాల్పడింది. అయితే, భర్త మాత్రం తన భార్య ఆత్మహత్య చేసుకుందని చెప్తుండగా.. యువతి కుటుంబం మాత్రం కట్నం కోసం తమ బిడ్డను హింసించి హత్య చేశారని ఆరోపిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్నోకు చెందిన అనురాగ్ సింగ్ హాంకాంగ్‌కు చెందిన షిప్ మేనేజ్‌మెంట్ సంస్థలో సెకండ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు. అతడికి మధు (32) అనే మహిళతో ఈ ఏడాది ఫిబ్రవరి 25న వివాహం జరిగింది. అయితే, వివాహం సమయంలో రూ.15 లక్షలు కట్నం డిమాండ్ చేసినట్లు యువతి తల్లిదండ్రులు ఆరోపించారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా యువతి ఫ్యామిలీ చూపించింది. పెళ్లి సమయంలో రూ.5 లక్షలు ఇవ్వగలిగినట్లు చెప్పారు. అయితే, పెళ్లైన తర్వాత అనురాగ్ తనకు కట్నం కోసం పదేపదే ఫోన్ చేసి ఒత్తిడి చేశాడని మధు తండ్రి ఫతే బహదూర్ సింగ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పెళ్లైన నెలలోపే తొలిసారి తన కూతురు మధుపై అల్లుడు అనురాగ్ దాడి చేశాడని, దీంతో ఆమె పుట్టింటికి తిరిగి వచ్చినట్లు చెప్పారు. అడిగిన కట్నం చెల్లించామని.. దీంతో బిడ్డను తిరిగి తీసుకెళ్లినట్లు వివరించారు. అయితే, తన కూతురిని హింసించడం మాత్రం ఆపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు అనురాగ్ వేరే అమ్మాయితో వివాహేతర సంబంధంలో ఉన్నాడని ఆరోపించారు. ఇటీవలే ఓ హోటల్‌లో తన మాజీ ప్రియురాలితో ఓ రాత్రి గడిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. జులై 31న హోటల్ బుకింగ్‌కు సంబంధించిన వివరాలను కూడా ఫిర్యాదులో పంచుకున్నారు. ఆగస్టు 3 ఆదివారం నాడు అనురాగ్ తనపై దాడి చేసినట్లు మధు తన అక్క ప్రియతో చెప్పినట్లు యువతి తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కూతురు గర్భవతి అని, తనను కడుపు తీయించుకోమని ఒత్తిడి చేసినట్లు చెప్పారు. 'ఆగస్టు 4న సాయంత్రం 4:32 గంటలకు అతను ఫోన్ చేసి నా కూతురు ఆత్మహత్య చేసుకుని చనిపోయిందని చెప్పాడు. అతడే నా కూతురిని చంపాడని నేను అనుకుంటున్నాను' అని మధు తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు మధు అక్క ప్రియ మాట్లాడుతూ.. 'నా చెల్లి చాలా లైవ్‌లీ పర్సన్. కానీ అనురాగ్ మాత్రం ఆమె ఎవరితోనూ మాట్లాడటం ఇష్టపడేవాడు కాదు. స్నేహితులతో కూడా మాట్లాడనిచ్చే వాడు కాదు. ఆఖరికి మాతో కూడా మాట్లాడొద్దని చెప్పేవాడు. అతను ఊర్లో లేనప్పుడు మాత్రమే మేము మాట్లాడుకునే వాళ్లం. ఆమె ఫోన్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసేవాడు. ఎటువంటి కారణం లేకుండానే మా చెల్లిని కొట్టేవాడు. తనతో కలిసి డ్రింక్ చేయమని ఒత్తిడి తెచ్చేవాడు. చివరి సారిగా తనతో మాట్లాడినప్పుడు.. అనురాగ్ కొట్టినట్లు చెప్పింది. అప్పుడు తనని ఇంటికి తీసుకురావాలని అనుకున్నాను. కానీ మళ్లీ గొడవ జరుగుతుందనే భయంతో ఆగిపోయాను' అంటూ చెప్పుకొచ్చింది.

# తెలంగాణ ఉద్యమ పితామహుడు ఆచార్య జయశంకర్ సార్ జయంతి

**వరంగల్,**

తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని లెక్కలతో సహా ప్రజల ముందుంచి తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను వివరించడం ద్వారా ఆజన్మాంతం తెలంగాణ కోసం పరితపించిన ధీశాలి దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్. మన వనరులపై మనకే పూర్తి అధికారం కావాలని రావాలని గొంతెత్తి పోరాడారు. యాచక దశ నుంచి శాసన దశకు తెలంగాణ రావాలె, మా రాష్ట్రం మాకు కావాలి అంటూ విన్నవించారు. తెలంగాణలో అభివృద్ధి నత్తనడకన కొనసాగుతూ ఉంది. నీళ్లలో మన వాటా తేలిన తర్వాత జలవనరుల విషయంలో స్వేచ్ఛ ఉంటుంది. స్వయం పాలనలో శ్వాసిస్తాం, ఇతరుల పాలనలో యాచిస్తూ ఉన్నాం అని నిర్మొహమాటంగా చెప్పారు. తెలంగాణ ఉద్యమ నేతగా, రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి, నీళ్లు-నిధులు-నియామకాలలో తెలంగాణ నష్టపోయిందంటూ పలు సమావేశాలలో తన గొంతుక వినిపించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 1934, ఆగస్ట్ 6న ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆత్మకూర్ మండలం, అక్కంపేట గ్రామంలో మహాలక్ష్మి, లక్ష్మీకాంతారావు దంపతులకి జన్మించారు. తెలంగాణ కోసం ఆజన్మాంతం బ్రహ్మచారిగానే ఉండిపోయారు. తెలుగు, ఉర్దూ, ఆంగ్లం, హిందీ భాషలలో మంచి ప్రావీణ్యం కలిగి తెలంగాణ గొంతుకను అనేక సందర్భాల్లో అనేక చోట్ల వినిపించారు. బెనారస్ యూనివర్శిటీ- నుంచి ఆర్థిక శాస్త్రంలో పట్టా తీసుకుని, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేసారు. 1975 నుంచి 1979 వరకు సీకేయం కాలేజీ ప్రిన్సిపల్‌గా పనిచేశారు. 1979 నుంచి 91 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు అదే విశ్వవిద్యాలయంలో ఉపకులపతిగా సేవలు అందించారు. పాఠశాల దశలోనే 'ఇడ్లీ సాంబర్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేసారు. 1969లో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారు. తరవాత 1995లో మలి దశ ఉద్యమంలో మార్గనిర్దేశకుడిగా నిలిచారు. తెలంగాణలోని ప్రతి పల్లె ఆయన మాటలతో ఉద్యమానికి ఊపిరి ఊదింది. ఊరూరా తెలంగాణ నినాదాన్ని విశ్వవ్యాప్తం చేశారు. జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో ఉద్యమ స్వరూపాన్ని వివరించారు. 2009 డిసెంబరు 23న శాసనసభ తీర్మానం ద్వారా రాష్ట్ర పక్రియ ప్రారంభిస్తామన్న చిదంబరం ప్రకటనతో తెలంగాణలో ఆందోళనలు ప్రారంభం అయ్యాయి. ఆ ప్రకటనతో జయశంకర్ సార్ తీవ్ర స్థాయిలో మనస్తాపం చెందారు. పల్లె, పట్టణాలను ఉద్యమం వైపు మళ్లించి సామాజిక రాజీనామాలు, ఛలో అసెంబ్లీ ఉద్యమ కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలిచారు. తెలంగాణ మేధావులతో చర్చించి, కవులు, కళాకారులు, రచయితలు, ఉపాధ్యాయ, ఉద్యోగులు, జర్నలిస్టులు, వివిధ పార్టీల ప్రతినిధులు, అన్ని కుల సంఘాలను ఏకం చేసి ఉద్యమాన్ని ముందుకి తీసుకుపోయారు. అయితే తెలంగాణ ఏర్పాటును కళ్లారా చూడకుండానే జయశంకర్ సార్ క్యాన్సర్‌తో బాధపడుతూ 2011 జూన్ 21న కన్నుమూశారు. తెలంగాణ ప్రభుత్వం జయశంకర్ సార్ సేవలను గుర్తించి ఆయన పేరు మీద అగ్రికల్చరల్ యూనివర్సిటీ-, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటు- చేసింది. ఆయనకు తెలంగాణ తల్లి ఎప్పటికీ రుణపడి ఉంటుంది.

# మద్యంతోనే పథకాలు గట్టెక్కాలి

## కొత్త మద్యం విధానంతో అధిక ఆదాయంపై దృష్టి

**అమరావతి,**

సూపర్ సిక్స్ అమలు కావాలంటే మద్యం బాగా అమ్మాలి. మద్యంతో ఆదాయం పెరగాలి. ఆదాయ వనరులు పెంచుకోవాలి. జగన్ ఏకంగా నకిలీ మద్యంతో ఆదాయాన్ని పెంచుకున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు ఎపి ప్రభుత్వం కొత్త మద్యం పాలసీకి పచ్చజెండా ఊపింది. జగన్ హయాంలో బార్‌లలో ధరలను బార్లా తెరిచేశారు. అప్పటి ప్రభుత్వం ఇష్టానుసారం ధరలు పెంచుకోవచ్చని జీవో ఇవ్వడంతో అడ్డూ అదుపూ లేకుండా మందుబాబుల జేబులను గుల్ల చేశారు. వైసీపీ ప్రభుత్వం ఒకవైపు మ ద్యం ధరలను నూరుశాతం పెంచగా, బార్‌లలో దానిపై మరింత అదనంగా లాగేశారు. క్వార్ట రుకు రూ.50-రూ.70, బీర్‌కి ఏకంగా రూ.100-రూ.120 తీసుకుంటూ దోపిడీ చేశారు. ఐదేళ్లూ ఈ దందా సాగింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ దోపిడీకి కొత్త మద్యం పాలసీతో అడ్డుకట్ట వేసింది. బార్‌లలో కూడా దుకాణాల్లో ధరలనే అమలుచేయాలని నిర్ణయానికి వచ్చింది. దుకా ణాల కంటే 10 శాతం ఎక్కువ ధర చెల్లించి బార్‌లు ప్రభుత్వ మద్యం డిపోల నుంచి కొనుగోలు చేస్తాయి.బార్‌లలో కూడా దుకాణాల ధరే నిర్ధారిస్తే ఆ శాతాన్ని ప్రభుత్వం నష్టపోవాల్సి ఉంటుంది. దరఖాస్తు రుసుం రూ.5 లక్షలు ఉంటుందని చెబుతున్నారు.మద్యం బార్ల ఎంపికకు రాష్ట్ర ప్రభుత్వం నూతన పాలసీకి రూపకల్పన చేసింది. గత వైసీపీ ప్రభుత్వంలో 2022-25 మధ్య అమలైన మద్యం బార్‌ల పాలసీ గడువు ఆగస్టు 31వ తేదీతో ముగియనుంది. ఈ నేపథ్యంలో సెప్టెంబరు 1వ తేదీ నుంచి రాష్ట్రంలో కొత్త మద్యం బార్‌ల పాలసీ అమలుకు గ్రీన్‌సిగ్నల్ పడింది. ముందస్తుగా ఈ పాలసీ అమలుకు రాష్ట్రంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించి ఆ ఉపసంఘం ఇచ్చిన అధ్యయన నివేదిక ఆధారంగా కొత్త బార్ల పాలసీ అమలుకు శ్రీకారం చుట్టనుంది.ఈ పాలసీలో భాగంగా గీత కార్మికులకు 10 శాతం షాపులు కేటాయించనున్నారు. కొత్త బార్ పాలసీపై అబ్కారీ శాఖ దాదాపుగా కసరత్తు పూర్తి చేసింది. త్వరలో కొత్త బార్‌లకు నోటిఫికేషన్ వెలువడనుంది. జగన్ హయాంలో ఇచ్చిన బార్‌ల లైసెన్స్‌లకు ఈ నెలాఖరుతో కాల పరిమితి ముగుస్తుంది. దీంతో ఈనెల 15వ తేదీలోగా కొత్త బార్‌లకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం కనిపిస్తోంది. సెప్టెంబరు 1 నుంచి కొత్త బార్‌లు అందుబాటులోకి రానున్నాయి. మద్యం దుకాణాల కేటాయింపులో గీతకార్మికులకు ప్రభుత్వం 10 శాతం షాపులు కేటాయించింది. వీరికి లైసెన్స్ ఫీజు సైతం భారీగా తగ్గించింది. త్వరలో బార్ల లైసెన్సుల్లోను పది శాతం కల్లుగీత కార్మికులకు ప్రభుత్వం కేటాయించింది. జగన్ జమానాలో పిచ్చి బ్రాండ్లతో ఎంత ఆదాయం వచ్చిందో.. ఇప్పుడు దాదాపు 200 రకాల నాణ్యమైన బ్రాండ్లు ఉన్నా అంతే రాబడి నమోదవుతోంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# గాజాలో ఆకలి కేకలు- నిస్సిగ్గుగా సర్కారు

సిగ్గు శరం అనేది మిగిలి ఉంటే మోడీ ప్రభుత్వం తల దించుకోవాల్సిన సందర్భం ఇది. గాజాలో ప్రజానీకం మొత్తాన్ని సామూహికంగా ఆకలికి మలమల మాడేలా చేస్తూ, నవజాత శిశువులను, పసిబిడ్డలను కూడా వదలకుండా పౌష్టికాహార లోపానికి, ఆకలికి గురిచేసి మరణపు అంచుల వరకూ నెట్టేస్తున్నది ఇజ్రాయిల్ ప్రభుత్వం. గత 21 నెలలుగా గాజా మీద నెతన్యాహు ప్రభుత్వం సాగిస్తున్న యుద్ధం ప్రస్తుతానికి అక్కడి ప్రజానీకాన్ని ఆకలికి గురి చేసి జాతి హననానికి పాల్పడాలని చూస్తున్నది. అయినా పాలక బిజెపి ప్రభుత్వంలో చలనం లేదు. ఇజ్రాయిల్ పాల్పడుతున్న దుర్మార్గాన్ని ఖండిస్తూ కనీసంగా ఒక్క ప్రకటన కూడా ఇవ్వలేదు. ఈ ఏడాది మార్చి 9వ తేదీ నుండి గాజా ప్రాంత ప్రజానీకానికి అందాల్సిన ఆహారం, నిత్యవసరాలను నెతన్యాహు ప్రభుత్వం అందనీయకుండా నిలవరిస్తూ వస్తున్నది. ఆకలికి అలమటించి పోతూ గుప్పెడు మెతుకుల కోసం వెతుకులాడుతున్న పాలస్తీనా వాసుల మీద ఇజ్రాయిల్ సైన్యం అత్యంత కిరాతకరగా బాంబులు కురిపిస్తున్నది. అంతర్జాతీయంగా వెల్లువెత్తుతున్న నిరసనల రీత్యా పేరుకి అమెరికా-ఇజ్రాయిల్ కలిసి నాలుగు ఆహార పంపిణీ కేంద్రాలు నెలకొల్పాయేగాని%ౌ%సాయం కోసం ఎదురుచూస్తున్న అమాయక పౌరులను ఇజ్రాయిల్ సైనికులు కాల్చి చంపుతున్నారు. అయితే ఆకలికి బలికావడం లేదంటే ఆకలి తీర్చుకునే ప్రయత్నంలో ఇజ్రాయిల్ సైనికుల తుపాకి గుళ్ళకి బలయి మరణించడం-ఈ రెండే పాలస్తీనా ప్రజానీకం ముందున్న మార్గాలుగా నిలిచాయి. గత కొద్ది వారాలుగా గాజాలో మానవతా సాయాన్ని పర్యవేక్షిస్తున్న అంతర్జాతీయ సంస్థలు, ఐక్యరాజ్యసమితి గాజాలో కరువు నెలకొనే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూనే వస్తున్నాయి. ఆఖరికి ఇజ్రాయిల్ పట్ల సానుకూల పక్షపాత ధోరణి అవలంబించే పశ్చిమ దేశాల మీడియా కూడా గత పదిహేను రోజులుగా గాజాలో నెలకొన్న అమానవీయ పరిస్థితుల గురించి పతాక శీర్షికల ద్వారా హెచ్చరిస్తూ వస్తున్నాయి. బిబిసి, సిఎన్ఎన్, ఐరోపా దేశాల టీవీలు ఎముకల పోగులా తయారైన పసిపిల్లల, క్షద్బాధతో మరణించిన పసిపిల్లల చిత్రాలను ప్రసారం చేస్తున్నాయి. గాజాపై అత్యంత దుర్మార్గంగా ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వెనకేసుకు వస్తున్న ఐరోపా మిత్ర దేశాలు కూడా గాజా ప్రజానీకానికి ఆహారం, నిత్యవసరాలు అందనీయకుండా నిలవరిస్తున్న నెతన్యాహు ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తున్నాయి. స్పెయిన్, ఐర్లాండ్, బెల్జియం దేశాలు గాజాపై ఇజ్రాయిల్ ఇంకెంత మాత్రం యుద్ధం కొనసాగించడానికి వీల్లేదని కరాఖండిగా స్పష్టం చేశాయి. ఇజ్రాయిల్ యుద్ధ ప్రయత్నాలకు సహకరించేది లేదని ప్రకటించాయి. ఇజ్రాయిల్‌కు అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా, వెన్నుదన్నుగా ఉన్న ఇంగ్లాండ్, జర్మనీ, ఫ్రాన్స్ దేశాలు ఆయా దేశాలలో వెల్లువెత్తుతున్న ప్రజా నిరసనల నేపథ్యంలో జాతి హత్యాకాండకు పాల్పడుతున్న ఇజ్రాయిల్ నుండి దూరం జరగడానికి కొన్ని పరిమిత చర్యలు ప్రకటించాయి. ప్రత్యేకించి గాజా ప్రాంత ప్రజానీకానికి ఆహార పదార్థాల సరఫరాను నిరోధించడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. జులై 25న ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లాండ్ దేశాధిపతులు అత్యవసర ఆన్‌లైన్ సమావేశం నిర్వహించుకుని తక్షణమే గాజాలో ఆహారం, నిత్యవసరాల సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పౌరులకు అందాల్సిన అత్యవసర మానవతా సాయాన్ని నిలవరించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశంగా ఉన్న ఫ్రాన్స్ సెప్టెంబర్‌లో జరగనున్న సమావేశంలో పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తిస్తామని ప్రకటించింది. బ్రిటన్ లోని కీర్ స్టార్మర్ ప్రభుత్వం కూడా తక్షణం ఇజ్రాయిల్ కాల్పుల విరమణకు రెండు రాజ్యాల సిద్ధాంతానికి అంగీకరించకపోతే సెప్టెంబరు సమావేశంలో పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తిస్తామని హెచ్చరించింది. దాదాపు 250 మంది ప్రజాప్రతినిధులు పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని కీర్ స్టార్మర్ ప్రభుత్వాన్ని డిమాండు చేసి, ఒత్తిడి తీసుకువచ్చారు. స్పెయిన్, జర్మనీ, ఫ్రాన్స్ తదితర ఐరోపా దేశాలు విమానాల ద్వారా ఆహార పదార్థాలను గాజాలో జార విడిచేందుకు ఇజ్రాయిల్ ప్రభుత్వం అనుమతించింది. అయితే ఐక్యరాజ్యసమితి సేవా సంస్థ (యు.ఎన్.ఆర్.డబ్ల్యు.ఎ) మాత్రం ఇది కేవలం కంటి తుడుపు చర్య అని ప్రకటించింది. విమానాల ద్వారా ఆహార పదార్థాలను జారవిడవడం ఖరీదైన వ్యవహారమే కాదు, అసమర్థ వ్యవహారం కూడా. భూమార్గం ద్వారా సరఫరాలతో మాత్రమే గాజా ప్రాంత ప్రజానీకానికి సరైన సాయం అందుతుంది. అందుకుగాను ఇజ్రాయిల్ కాల్పుల విరమణ ప్రకటించడం ఒక్కటే మార్గమని స్పష్టం చేసింది. ఇజ్రాయిల్ మీద ఈగ వాలినా సహించలేని విధంగా వ్యవహరించే పశ్చిమ దేశాలే తమ వైఖరిని సడలించుకోవాల్సిన పరిస్థితికి నెట్టబడ్డాయి. కానీ మన దేశం అనుసరిస్తున్న వైఖరి మాత్రం పచ్చి దుర్మార్గంగా ఉన్నది. గత పక్షం రోజుల నుండి గాజాలో మానవీయ సంక్షోభం అత్యంత ఆందోళనకర స్థాయికి చేరుకున్నా మోడీ ప్రభుత్వం కిమ్మనకుండా ఉండిపోయింది. మానవతా సాయం అందనీయకుండా అత్యంత క్రూరంగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్ వైఖరిని ఖండిస్తూ మన విదేశాంగ మంత్రిత్వ శాఖ నుండి చిన్నపాటి ప్రకటన కూడా వెలువడలేదు. ప్రధాని మోడీ తన ఆప్త మిత్రుడు నెతన్యాహుని గాజాకు మానవతా సాయం అందేలా చూడమని మాట వరుసకు కూడా అడగలేకపోయారు. ఐక్యరాజ్యసమితి వేదికల మీద మాత్రం పడికట్టు ప్రకటనలు ఇచ్చారు. గాజాకు మానవతా సాయం అందేలా చూడాలని ఐక్యరాజ్యసమితిలో భారతదేశ శాశ్వత ప్రతినిధి ఒక ప్రకటన వెలువరించారు. జులై 29న పాలస్తీనా సమస్యకు శాశ్వత శాంతి పరిష్కారం కోసం జరిగిన అత్యున్నత స్థాయి అంతర్జాతీయ సమావేశంలో భారత రాయబారి హరీష్ పి ప్రసంగిస్తూ గాజాలోని పాలస్తీనా వాసులకు ఆహారం, ఇంధనం తదితర కనీస అవసరాలు ఎలాంటి ఆటంకమూ లేకుండా అందేలా చూడాలని కోరారు. అయితే ప్రభుత్వ పరంగా ఇజ్రాయిల్‌తో ఈ విషయం లేవనెత్తడానికి మోడీ సర్కారు తటపటాయిస్తున్నది. ఇంకా దారుణమైన విషయం ఏమంటే తక్షణమే గాజాలో బేషరతుగా కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ జూన్ 13న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించిన తీర్మానంపై మన దేశం ఓటింగ్‌లో పాల్గొనకుండా దూరంగా ఉండిపోయింది. గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానుష దాడులపై మోడీ ప్రభుత్వం నైతికంగా దివాళాకోరుతనంతో వ్యవహరించడమే కాదు, కనీస మానవీయ స్పందన కూడా చూపలేదు. 2023 అక్టోబరు ఏడో తేదీ నుండి గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న భీకర దాడులను ఏనాడూ ఖండించిన దాఖలా లేదు. కేవలం పౌర నష్టం నివారించమని ప్రకటనలు ఇవ్వడానికే పరిమితమైంది. ఈ కాలమంతా మన దేశం తరపున మోడీ ప్రభుతం ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, బాంబులు సరఫరా చేస్తూనే వచ్చింది. మరోపక్కన గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ముస్లిం ఉగ్రవాదంపై చేస్తున్న పోరాటంగా ఆర్ఎస్ఎస్, బిజెపి తదితర హిందూత్వ శక్తులు పెద్దపెట్టున ప్రచారం చేస్తూ వచ్చాయి. ఉగ్రవాదం పని పట్టాలంటే ఇజ్రాయిల్ మార్గాన్నే అనుసరించాలని రెచ్చగొట్టుడు ప్రచారానికి పాల్పడ్డాయి. వాస్తవానికి జియోనిజం, హిందూత్వ-ఈ రెండూ సైద్ధాంతిక ఆత్మ బంధువులు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఇజ్రాయిల్ అనుకూల వైఖరి వివిధ సందర్భాల్లో, వివిధ స్థాయిల్లో బట్టబయలు అవుతూనే ఉంది. గాజా ప్రాంత ప్రజానీకం అనుభవిస్తున్న దారుణమైన కష్టాలను పశ్చిమ దేశాల మీడియా కూడా ప్రజల ముందు ఉంచుతున్నది. కానీ మన దేశంలో కార్పొరేట్ కంపెనీల కబంధ హస్తాల్లో చిక్కుకుని ఇంగ్లీష్, హిందీ ఛానళ్లు మాత్రం పూర్తిగా 'బ్లాక్' చేశాయి. చివరికి అత్యున్నత న్యాయస్థానాలు కూడా ఇదేవిధమైన పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నాయి. పాలస్తీనా ప్రజానీకానికి సంఘీభావంగా నిర్వహించదలచిన శాంతియుత ప్రదర్శనకు పోలీసు శాఖ అనుమతి నిరాకరించింది. పోలీసు శాఖ నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టుకు వెళితే సదరు కోర్టు వారు కూడా పోలీసు శాఖ నిర్ణయాన్ని సమర్థిస్తూ తీర్పు ఇచ్చారు. గాజా ప్రజానీకానికి మానవతా సాయం అందించే విషయమై ముంబై హైకోర్టులో సి.పి.ఐ(యం) వేసిన పిటిషన్‌పై న్యాయమూర్తి స్పందించిన తీరు కూడా ఈ కోవకు చెందినదే. 'దేశంలోని పౌర సమస్యలు వదిలేసి అంతర్జాతీయ విషయాలపై కోర్టులను ఆశ్రయించడం తప్పు' అని కువ్యాఖ్యలకు పాల్పడ్డారు. 'విదేశాంగ విధానాన్ని కేంద్ర ప్రభుత్వానికి వదిలి వెయ్యాలని, ఇందులో ఇజ్రాయిల్, పాలస్తీనాలలో ఏదో ఒక పక్షం వహించమని కోరడం సబబు కాదు' అని కూడా మర్యాదరామన్న తీర్పు చెప్పారు. హిందూత్వ శక్తులు చేస్తున్న ఇజ్రాయిల్ అనుకూల, ముస్లిం వ్యతిరేక ప్రచారం న్యాయస్థానాలు సహా దేశంలోని వివిధ తరగతుల ప్రజానీకాన్ని ప్రభావితం చెయ్యడం దురదృష్టకర పరిణామం. సామ్రాజ్యవాద వ్యతిరేక, వలస వ్యతిరేక సంప్రదాయాలకు మన ప్రభుత్వం మంగళం పాడుతున్నది. హిందూత్వ శక్తులకు ప్రాతినిధ్యం వహిస్తున్న మోడీ ప్రభుత్వం దారుణమైన నయవంచనకు పాల్పడుతున్నది. పాలస్తీనా ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్షలను, గాజా ప్రజానీకాన్ని%ౌ%ఈ తిరోగామి శక్తుల దుర్మార్గానికి బలి కాకుండా చూడడమే మన ముందున్న కర్తవ్యం.

# 'మిస్టర్ యాంగ్రీ' ..

ఇంగ్లాండ్?తో ఓవల్ వేదికగా జరిగిన ఐదో టెస్టులో టీమ్ఇండియా పేస్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుత ప్రదర్శనతో హీరో అయ్యాడు. ఆశల్లేని స్థితిలో నుంచి టీమ్ఇండియాను రేసులో నిలిపాడు. ఆఖరి రోజు ఇంగ్లాండ్ విజయం లాంఛనమే అనుకున్న దశలో ప్రత్యర్థి నుంచి గెలుపును లాగేసుకున్నాడు. నిప్పులు చెరిగే బంతులతో ఇంగ్లాండ్ లోయార్డర్?ను చిత్తు చేసి భారత్?కు చరిత్రాత్మకమైన విజయాన్ని కట్టబెట్టాడు.సిరాజ్ ఈ మ్యాచ్?లో మొత్తం 9 వికెట్లు (4



తొలి ఇన్నింగ్స్?, 5 రెండో ఇన్నింగ్స్?) దక్కించుకొని ఇంగ్లాండ్ పతనాన్ని శాసించాడు. అతడి అద్భుత ప్రదర్శనకుగానూ సిరాజ్?పై మాజీలు ప్రశంసలు కురిస్తున్నారు. వారెవ్వా సిరాజ్ అంటూ మెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్ నాజీర్ హుస్సేన్ ఓ



ఆసక్తికరమైన విషయం షేర్ చేసుకున్నాడు. బెన్ స్టోక్స్? సారథ్యంలోని ఇంగ్లాండ్ జట్టు, సిరాజ్?కు ఓ నిక్?నేమ్ పెట్టినట్లు చెప్పాడు. అతడని వాళ్లు అదే పేరుతో పిలుస్తారని ముద్దుపేరు రివీల్ చేశాడు. సిరాజ్ మైదానంలో ఎప్పుడూ అగ్రెసివ్?గా ఉంటాడు. అతడు ఫుల్ ఫైర్?తో బౌలింగ్ చేస్తుంటాడు. అందుకే ఇంగ్లాండ్ జట్టు సిరాజ్?కు 'మిస్టర్ యాంగ్రీ' అనే నిక్?నేమ్ పెట్టిందని నాజీర్ హుస్సేన్ చెప్పాడు. అలాగే ఓవల్?లో అతడి బౌలింగ్?ను మెచ్చుకున్న నాజీర్, సిరాజ్? ఈ స్థాయికి చేరుకోవడానికి ప్యాషన్ అండ్ స్కిల్ ఇలా ప్రతీది కలిగి ఉండి 'వినోదం పంచేందుకే పుట్టాడు'?గా అభివర్ణించాడు.



# భారత్, ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ లో పలు రికార్డులు నమోదు

ఇది సాధారణ టెస్టు సిరీస్ కాదు. ఇటీవల కాలంలో జరిగిన ఆల్ టైమ్ బెస్ట్ సిరీస్?లలో అండర్సన్- తెండుల్కర్ ట్రోఫీ టాప్ లిస్టులో ఉంటుందని చెప్పవచ్చు. టెస్టు క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు జరిగిన 854 టెస్టు ద్వైపాక్షిక సిరీస్‌లు జరిగాయి. అందులో కేవలం రెండు సందర్భాల్లోనే 7,000ం పరుగులు నమోదయ్యాయి. ఈ రెండింటిలో తాజా అండర్సన్- తెండుల్కర్ ట్రోఫీ ఒకటి. 1993లో జరిగిన యాషెస్ సిరీస్ (6 మ్యాచ్‌లు, 7,221 పరుగులు) తర్వాత, ఇప్పుడు ఇంగ్లాండ్- భారత్ 2025 (5 టెస్టులు, 7,187 పరుగులు) సిరీస్ ఈ ఘనతను సాధించింది.సిరీస్‌లో మొత్తం 7,187 పరుగులు నమోదు కావడం చరిత్రలోనే రెండోసారి. ఓ వైపు ఇంగ్లాండ్ బ్యాటర్లు, మరోవైపు భారత యువ బ్యాటర్ల అద్భుత ప్రదర్శనతో అభిమానులకు ఎన్నో ఆహ్లాదకరమైన క్షణాలు దక్కాయి. మొత్తం 19 సెంచరీలు, 470



బౌండరీలు కేవలం ఇండియా ఆటగాళ్లవే కావడం, రెండు దేశాల కలిపి పరుగుల వరదలో కొత్త అధ్యాయం మొదలైంది. ఈ సిరీస్‌ని టెస్ట్ క్రికెట్ అభిమానులు ఎప్పటికీ మర్చిపోలేరు.భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సిరీస్‌లో మొత్తం 754 పరుగులు చేసి, గ్రాహమ్ గూచ్ (752 %-% 1990) రికార్డును అధిగమించాడు. ఇండియా తరఫున టెస్ట్ సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన కెప్టెన్‌గా గిల్ రికార్డును నెలకొల్పాడు. అంతే కాదు, సిరీస్‌లో నాలుగు సెంచరీలు బాదడం ద్వారా డాన్ బ్రాడ్‌మన్, కోహ్లీ, గావస్కర్ లాంటి దిగ్గజాల సరసన నిలిచాడు. ఇంగ్లాండ్ తరఫున జో రూట్ తన 13వ సెంచరీని భారత్‌పై నమోదు చేసి, ఒకే జట్టుపై అత్యధిక సెంచరీలు చేసిన ఇంగ్లాండ్ బ్యాటర్‌గా చరిత్రలో నిలిచారు. అలాగే సొంత గడ్డపై భారత్‌పై 2,000 పరుగుల మైలురాయిని దాటిన రెండో ఆటగాడిగా డాన్ బ్రాడ్‌మన్ తరువాత రూట్ నిలిచారు. మరోవైపు జడేజా ఈ సిరీస్‌లో ఆరు హాఫ్ సెంచరీలు బాది కొత్త రికార్డు నెలకొల్పారు.తాజాగా ముగిసిన



ఐదో టెస్టులో ఇండియా 6 పరుగుల స్వల్ప తేడాతో విజయం సాధించింది. ఇది భారత టెస్టు చరిత్రలో అత్యంత తక్కువ మార్జిన్ విజయం. చివరి రోజు మ్యాచ్ ఉత్కంఠ కొనసాగింది. 339-6తో బ్యాటింగ్ కొనసాగించిన ఇంగ్లాండ్?ను టీమ్ఇండియా 28 పరుగులిచ్చి చివరి నాలుగు వికెట్లు పడగొట్టి చిరస్మరణీయ విజయం అందుకుంది.1993లో జరిగిన యాషెస్ సిరీస్‌లో మొత్తం 6 మ్యాచ్‌లలో 7,221 పరుగులు నమోదయ్యాయి. అయితే అది ఆరు టెస్టు మ్యాచ్?ల సిరీస్. కానీ, ఐదు టెస్టుల సిరీస్ తీసుకున్నట్లైతే మాత్రం ఆ రికార్డ్ బ్రేక్ అయినట్లే. ఈసారి ఇంగ్లాండ్ ఇండియా సిరీస్‌లో 7,187 పరుగులు నమోదు కావడంతో 30 ఏళ్ల రికార్డు పక్కనపడింది.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## ధనశ్రీ వర్మ ప్రశాంతంగా, ఇన్‌డైరెక్ట్‌గా రిప్లై ఇచ్చింది

టీమిండియా లెగ్ స్పిన్నర్ యుజేంద్ర చాహల్‌తో విడాకుల తరువాత కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మ దుబాయ్‌కు మకాం మార్చేసింది. చిన్నప్పటి నుంచి ఎక్కువగా దుబాయ్‌లోనే గడిపిన ధనశ్రీ.. ఇటీవల నగరాన్ని తిరిగి సందర్శించింది. దుబాయ్‌లో విహరిస్తూ.. అక్కడ తీసుకున్న పిక్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఓ జీవితాంతం అనిపించిన ఆ తరువాత మళ్లీ దుబాయ్‌కి తిరిగి వచ్చాను. నేను ఇక్కడే పెరగడంతో నాకు చాలా ముఖ్యమైన జ్ఞాపకాలు ఉన్నాయి. ఈ నగరం ఎంతగా అభివృద్ధి చెందిందో చూడటం నా హృదయాన్ని కదిలించింది. ఈ అందమైన హిందూ ఆలయాన్ని సందర్శించడం సంతోషంగా ఉంది. శాంతియుతంగా, శక్తివంతంగా, సంస్కృతి, సమాజాన్ని స్వీకరించడంలో ఈ నగరం ఎంత దూరం వచ్చిందో గుర్తుచేస్తుంది. వృద్ధి, మూలాలు, పునఃసంయోగానికి కృతజ్ఞతలు..” అంటూ ఆమె రాసుకొచ్చారు. దుబాయ్ వాస్తుశిల్పపరంగానే కాకుండా.. విభిన్న సంస్కృతులు, మత సామరస్యాన్ని స్వీకరించడంలో





కూడా ఎలా మారిపోయిందో ఆమె వివరించింది. యుజ్వేంద్ర చాహల్–ధనశ్రీ వర్మ డిసెంబర్ 2020లో వివాహం చేసుకున్నారు. ఏడాదిన్నరపాటు కలిసి ఉన్న ఈ జంట.. ఆ తరువాత విభేదాలు రావడంతో దూరంగా ఉన్నారు. జూన్ 2022 నుంచి ఇద్దరు విడిపోయారు. ఈ ఏడాది ఫిబ్రవరి 5న విడాకుల కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బాంద్రాలోని ముంబై ఫ్యామిలీ కోర్టులో వీరికి విడాకులు మంజూరు చేసింది. ధనశ్రీ వర్మకు చాహల్ 4 కోట్ల రూపాయల కంటే ఎక్కువ భరణం ఇచ్చారని ప్రచారం జరిగింది. చివరి రోజు విడాకుల విచారణ సందర్భంగా చాహల్ “బి యువర్ ఓన్ షుగర్ డాడీ” అని రాసి ఉన్న టీషర్ట్ ధరించి రావడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. దీంతో అప్పటి నుంచి ధనశ్రీ వర్మను సోషల్ మీడియాలో ‘షుగర్ డాడీ’ అంటూ నెటిజన్లు, చాహల్ అభిమానులు విమర్శిస్తున్నారు. తాజాగా రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో చాహల్ కామెంట్స్ చేసిన కాసేపటికే.. ధనశ్రీ ఇన్‌స్టాగ్రామ్‌లో పిక్స్‌ను షేర్ చేసింది. వివాదం సృష్టించే ఉద్దేశం తనకు లేదని చెప్పిన చాహల్.. ఇన్‌డైరెక్ట్‌గా ధనశ్రీ వైపు జరిగిన తప్పు కారణంగానే విడాకులు తీసుకున్నట్లు చెప్పాడు. మొదట్లో తాను స్పందించకూడదని అని అనుకున్నానని.. ఇప్పుడు ఇతరుల అభిప్రాయాలను పట్టించుకోకుండా వదిలేయాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. తాను ఎవరినీ అవమానించలేదని.. సందేశాన్ని మాత్రమే తెలియజేయాలని అనుకున్నానని చెప్పుకొచ్చాడు. చాహల్ ఈ కామెంట్స్ చేసిన తరువాత ధనశ్రీ ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రశాంతమైన, ఆధ్యాత్మిక పోస్ట్‌ను షేర్ చేసింది. చాహల్ ఎలాంటి కామెంట్స్ చేసినా.. తాను ప్రశాంతంగా ఉంటానని ఆమె ఇన్‌డైరెక్ట్‌గా రిప్లై ఇచ్చిందంటూ నెటిజన్లు అంటున్నారు.



## మెస్సీ భారత్ పర్యటనకు షెడ్యూల్ ఫిక్స్

ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ డిసెంబర్ 12న భారతదేశానికి రానున్నాడు. కోల్‌కతా, అహ్మదాబాద్, ముంబై, న్యూఢిల్లీలలో మెస్సీ సందర్శన జరగనుంది. 2011లో కోల్‌కతాలోని సాల్ట్‌లేక్ స్టేడియంలో వెనిజులాతో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడిన మెస్సీకి.. 14 ఏళ్ల తర్వాత ఇది రెండోసారి భారత్ లో పర్యటించడం. ప్రస్తుతం 38 ఏళ్ల మెస్సీ అమెరికాలోని మేజర్ లీగ్ సాకర్‌లో ఇంటర్ మయామీ జట్టు తరపున ఆడుతున్నాడు. కోల్‌కతాలో రెండు రోజులు




ఉండనున్న మెస్సీ.. అక్కడ డిసెంబర్ 13న %ఎ×గా% రోడ్డులో 70 అడుగుల ఎత్తైన తన విగ్రహాన్ని ఆవిష్కరిస్తాడు. అయితే.. ఇది ప్రపంచంలోనే మెస్సీ యొక్క అతి పెద్ద విగ్రహంగా నిలుస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఆ తర్వాత ఈడెన్ గార్డెన్స్‌లో %+టాూ% కన్సర్ట్ తో పాటు సౌరవ్ గంగూలీ, జాన్ అబ్రహం, లియాండర్ పేస్, బైచుంగ్ భూటియా వంటి ప్రముఖులతో కలిసి.. ఏడు మంది ఆటగాళ్లతో కూడిన సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ పాల్గొననున్నాడు. ఇక ఆ తర్వాత అర్జెంటీనా ఆటగాళ్లతో ఒక మాస్టర్ క్లాస్ కూడా జరుగుతుంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ కన్సర్ట్ లో పాల్గొని మెస్సీని సన్మానించనున్నారు. కోల్‌కతా తర్వాత అహ్మదాబాద్‌లో అదానీ ఫౌండేషన్ కార్యక్రమంలో పాల్గొననున్న మెస్సీ.. దాని తర్వాత అక్కడి నుండి ముంబైకి వెళ్తాడు. అయితే అక్కడ మెస్సీ క్రికెట్ మ్యాచ్ ఆడడం లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు. డిసెంబర్ 14న ముంబైలోని వాంఖడే



స్టేడియంలో %+టాూ% కన్సర్ట్, %+టాూ% కప్ జరుగుతాయి. అక్కడే భారత ఫుట్‌బాల్ జట్టుతో సంభాషించి, మరో సాఫ్ట్‌బాల్ మ్యాచ్‌లో పాల్గొనే అవకాశం ఉంది. చివరగా డిసెంబర్ 15న న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమై.. ఆ తర్వాత అరుణ్ జైట్లీ స్టేడియంలో %+టాూ% కన్సర్ట్ లో పాల్గొంటాడు. ప్రతి నగరంలో మెస్సీ పిల్లలతో మాస్టర్ క్లాస్ నిర్వహిస్తాడు. యువ ఫుట్‌బాల్ ఆటగాళ్లను ప్రోత్సహించడమే ఈ పర్యటన యొక్క ముఖ్య లక్ష్యం. మెస్సీ సోషల్ మీడియాలో అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు.




## మళ్లీ బ్యాట్ పట్టిన సూర్యకుమార్

భారత %u%20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కొన్ని రోజుల కిందట స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. త్వరలోనే ఆసియా కప్ 2025 జరగనున్న తరుణంలో టీమిండియా అభిమానులకు గుడ్ న్యూస్ వచ్చింది. సర్జరీ తర్వాత భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మొదటిసారి ప్రాక్టీస్ కోసం వచ్చాడు. గత వారం సూర్యకుమార్ యాదవ్ బెంగళూరులోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడని తెలిసింది. దాంతో ఆసియా కప్ టోర్నీకి సూర్య అందుబాటులో ఉంటాడని తేలడంతో అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జూలై నెలలో జర్మనీలో ఈ సూర్యకుమార్‌కు స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ జరిగిందని తెలిసిందే.సూర్యకుమార్ యాదవ్ కడుపు దిగువ కుడి భాగంలో స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ నుంచి



కోలుకుంటున్నాడు. సర్జరీ తరువాత కొన్ని రోజుల నుంచి భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ వైద్య సిబ్బంది పర్యవేక్షణలో సూర్య ఉన్నాడు. సెప్టెంబర్ 9 నుండి ప్రారంభమయ్యే ఆసియా కప్ కి ముందు అతను జట్టుతో చేరనున్నాడని కన్ఫామ్ అయింది. ఈసారి ఆసియా కప్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లో నిర్వహించాలని ఏసీసీ ఇటీవల ప్రకటించింది. మొదట ఆగస్టులో బంగ్లాదేశ్‌తో జరిగే టీ20 సిరీస్‌తో సూర్యకుమార్ యాదవ్ కమ్ బ్యాక్ చేయాల్సి ఉంది. అయితే ఈ సిరీస్ వచ్చే ఏడాది వరకు వాయిదా పడింది. దాంతో టీ20 కెప్టెన్ సూర్య నేరుగా ఆసియా కప్‌లో ఆడనున్నాడు. సూర్యను దిలీప్ ట్రోఫీలో వెస్ట్ జోన్ జట్టులో కూడా చేర్చారు. కానీ స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ కారణంగా సూర్యకుమార్ యాదవ్ ఈ టోర్నమెంట్‌ను వదులుకోవలసి వచ్చింది. ఆసియా కప్‌లో పాకిస్తాన్ తో ఆడవద్దని టీమిండియాపై ఒత్తిడి పెరుగుతోంది. దీనికి



తోడు ఇటీవల జరిగిన రిటైర్డ్ క్రికెటర్ల లెజెండ్స్ టోర్నీలో సెమీఫైనల్లో పాకిస్తాన్ తో తాము ఆడే ప్రసక్తి లేదని భారత ఆటగాళ్లు స్పష్టం చేశారు. వారి నిర్ణయాన్ని స్పాన్సర్లు సైతం స్వాగతించారు. దాని ఫలితంగా పాకిస్తాన్ జట్టు నేరుగా ఫైనల్ చేరింది. అదే సమయంలో ఆసియా కప్ షెడ్యూల్ ప్రకటన రావడంతో పాకిస్తాన్ తో మ్యాచులు ఆడటం అవసరమా.. ఆ దేశాన్ని మరింత దెబ్బకొట్టాలన్న డిమాండ్ వచ్చింది. భారత ప్రజల ప్రాణాలు తీసిన నేరస్తులు పాకిస్తాన్ ఉగ్రవాదులు అని, అలాంటి దేశంతో మ్యాచులు ఆడటం వృథా అని కొందరు.. జాతీయ భద్రతకే ముప్పు కలిగించిన దేశంతో ఏ టోర్నీల్లోనూ పాల్గొనవద్దన్న డిమాండ్స్ పెరుగుతున్నాయి.భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ ఆసియా కప్ ద్వారా జట్టులోకి తిరిగి రానున్నాడు. ఇదే ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో జరిగే మ్యాచ్‌పై వివాదం చెలరేగింది. కొంతమంది ఈ మ్యాచ్‌ను వ్యతిరేకిస్తున్నారు. పాకిస్తాన్‌తో ఆడి వారిని వీలుచిక్కినప్పుడల్లా చిత్తుగా ఓడించాలని మరికొందరు కోరుకుంటున్నారు. భారత్, పాకిస్తాన్‌తో ఆడకపోతే, ఒలింపిక్స్‌కు అర్హత సాధించడంలో టీమిండియాకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి.



# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా అన్ని రకాల వైద్య సేవలను అందించాల

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి...





**నల్గొండ : అక్షర కలం**

బుధవారం ఆమె మాన్యం చెల్క పట్టణ వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. ఓపి,ఏ ఎన్ సి ,మందుల స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అలాగే టెస్టులు , ఇతర రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఆయా చికిత్సలకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల జబ్బులు, చికిత్స , రెఫరల్ వివరాలు అడిగారు. అనంతరం పక్కనే నిర్మిస్తున్న మాన్యం చెల్క యు పి హెచ్ సి నూతన భవన నిర్మాణాన్ని పరిశీలించి భవన నిర్మాణం పనులు పూర్తయినందున ఇతర పనులను సాధ్యమైనంత త్వరగాపూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, పుర కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,మాన్యం చెల్క పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు, ఇతరులు ఉన్నారు.

# జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్





**ములుగు జిల్లా ప్రతినిధి( అక్షర కలం ) ఆగస్టు 6:**

వెంకటాపూర్ మండలంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, కే.ఎన్.బయో సైన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు. వెంకటాపూర్ గ్రామ%శీ% లోని నరెడ్ల శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో (5) ఐదు ఎకరాల విస్తీర్ణంలో ప్లాంటేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి సంజీవ రావు గారు మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ఎకరానికి 1140/- మొక్కకు 20 రూపాయల చొప్పున కడితే రైతులకు ఎకరానికి 57 ముక్కలు ఇవ్వడం జరుగుతుంది. నాలుగవ సంవత్సరం వరకు ఎకరానికి 4200 రూ. అంతర పంటల సాగు యాజమాన్యం క్రింద ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఆయిల్ ఫామ్ సాగును ఈ జిల్లాలో 2022-23వ సంవత్సరంలో 820 ఎకరాలు 2023-2024 సంవత్సరంలో 834 ఎకరాలు 2024-25 వ సంవత్సరంలో 909 ఎకరాలు సాగు చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఇప్పటివరకు 343 ఎకరాలు మొక్కలు నాటడం జరిగింది. నాలుగో సంవత్సరంలో మొదటి కోత 2 నుండి 3 టన్నుల దిగుబడి వస్తుంది. ఏడవ (7) సంవత్సరం నుండి (10) పదవ సంవత్సరం వరకు, పది టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులకు భవిష్యత్తు భరోసాగా ఆయిల్ ఫామ్ తోటలు సాగు ఉపయోగపడతాయన్నారు. ఎరువుల వాడకం నీటి యాజమాన్య పద్ధతులు అవలంబించాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధికారి జే. శ్రీకాంత్ , ఉద్యాన విస్తీర్ణ అధికారి జె. రమేష్ ,కె.ఎన్ బయోసైన్సెస్ ఆయిల్ ఫామ్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ నవీన్ నాయక్, వెంకటాపూర్ రైతులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలి

**మోడీని గద్దె దించితేనే బిసి బిల్లు సాధ్యం**

**మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి**

**న్యూఢిల్లీ,**

బీసీ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే మోదీని గద్దె దించుతామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రాహుల్‌ను ప్రధానిని చేసి బిల్లు ఆమోదింప చేసుకుంటామని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పార్లమెంట్‌లో బీసీ బిల్లుపై చర్చ జరగాలన్నారు. కేంద్రం 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కోటా బిల్లులు కేంద్రం దగ్గర పెండింగ్ లో ఉన్నాయన్నారు రేవంత్. నాలుగు నెలలుగా బీసీ బిల్లులు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు రేవంత్ రెడ్డి. అపాయింట్ మెంట్ ఇవ్వాలని రాష్ట్రపతిని కోరితే ఇవ్వడం లేదన్నారు. రాహుల్ అనుమతితో తెలంగాణలో కులగణన చేపట్టామని చెప్పారు రేవంత్. రాహుల్ గాంధీ ఆశయం మేరకు 42 శాతం బీసీ కోటాబిల్లు తెచ్చామని చెప్పారు రేవంత్. 42 శాతంబీసీ కోటాం పోరాటం చేస్తామన్నారు. బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతామన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని 20 శాతానికి తీసుకురావాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ :అక్షర కలం**



బుధవారం ఆమె కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని ఎంపీడీవోలు, తహశీల్దార్లు,ఏపిఎంలతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష



నిర్వహించారు. నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తక్కువ శాతం ఉన్న మండలాలు ఈ నెల 13 నాటికి కనీసం 20 శాతం పురోగతి తీసుకురావాలని చెప్పారు. పురోగతి తక్కువగా ఉండడానికి గల కారణాలను విశ్లేషించగా ఇసుక సమస్య ఉందని,ఎం పి డి వోలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇసుక ,మెటల్, రా మెటీరియల్ సమస్యలు రాకుండా తహసిల్దార్లు పరిష్కరించాలని చెప్పారు. "మన ఇసుక మన వాహనం" ద్వారా ఇసుకను ఇచ్చే విధంగా చూడాలని, ఏ రీచ్ నుండి ఎంత ఇసుకని ఇస్తున్నారో మ్యాపింగ్ చేయాలని, ఈ విషయంలో ఆర్డీవో ఏ మండలం నుండి ఎక్కడ ఇసుక ఇవ్వాలో నిర్ణయించాలని చెప్పారు. ఇండ్లు మంజూరై నిర్మాణం చేసుకోలేని అతి బీదవారిని గుర్తించి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల ఋణం ఇచ్చేందుకు గుర్తించిన లబ్ధిదారుల జాబితాను ఈ నెల 8లోగా బ్యాంకులకు పంపించే బాధ్యత ఏపీఎంలపై ఉందని అన్నారు. ఎవరైనా స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యత్వం లేని వారు ఉంటే వారిని వెంటనే సభ్యులుగా నమోదు చేసుకుని వారికి లోన్ వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల బాధ్యత అందరిదని, ఈ విషయంలో తహసిల్దారులు, ఎంపీడీవోలు చొరవ తీసుకోవాలని, ముఖ్యంగా లక్ష రూపాయల రుణం ఇప్పించే విషయంలో కచ్చితంగా పురోగతి తీసుకువచ్చేలా ఏపిఎంలు పనిచేయాలన్నారు. వన మహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ,భూభారతి దరఖాస్తులను కలెక్టర్ సమీక్షించారు. గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, నల్గొండ ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# బిసి రిజర్వేషన్లపై మీకెందుకు కక్ష

**తెలంగాణపై గుజరాతీల పెత్తనం ఏంది?**

**42శాతం రిజర్వేషన్లు ఇస్తారా..గద్దె దింపాలా?**

**మోడీపై నేరుగా విమర్శలు గుప్పించిన సిఎం రేవంత్**

**ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నాల ఉద్వేగ పూరిత ప్రసంగం**

**బిజెపి, బిఆర్ఎస్ తీరును తూర్పారా పట్టిన రేవంత్ రెడ్డి**





**న్యూఢిల్లీ,**

బీసీ రిజర్వేషన్ల బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపకపోతే.. ప్రధాని మోడీని గద్దెదించి, రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకుని బీసీ రిజర్వేషన్లు సాధించుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ మెడలు వంచేందుకే ఢిల్లీలో మహాధర్నా చేపట్టామని.. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లులకు ఆమోదం తెలకపపోతే ప్రధాని మోడీని గద్దె దింపుతామని హెచ్చరించారు. బీజేపీ మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ చెప్పినా మోడీ ప్రధాని పదవి వదులుకోవడం లేదని.. 75 ఏళ్ల నిబంధన ఆయనకి వర్తించదా అని ప్రశ్నించారు. మోడీ గద్దె దిగినా.. దిగకపోయినా.. 2029లో మేమే ఆయనను గద్దె దింపి.. రాహల్ గాంధీని ప్రధానిని చేసుకుంటామని..ఇదే మా శపథమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని 150 సీట్లకే పరిమితం చేస్తామని సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వాలని రెండు బిల్లులను ఆమోదించాం. ఆనాటి సీఎం కేసీఆర్ బీసీలపై కక్ష్య గట్టి తెలంగాణలో 50 శాతం మించకుండా చట్టం చేశారు. బలహీన వర్గాలకు అన్యాయం చేసే చట్టాన్ని తొలగించేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును చట్టం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించారు. 50 శాతం క్యాప్‌ను తొలగించే ఆర్డినెన్స్ కూడా రాష్ట్రపతి దగ్గరకు వచ్చింది. నాలుగు నెలలు గడిచినా ఆమోదం లేదు. బీసీలకు అన్యాయం చేస్తుంటే గల్లీ నుంచి ఢిల్లీకి వచ్చి ధర్నా చేపట్టాం అని అన్నారు. హైదరాబాద్‌లో, తెలంగాణలో చేస్తే తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు





మాత్రమే ఉంటుంది. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేస్తే దేశ వ్యాప్తంగా ఉన్న పార్టీల మద్దతు ఇస్తున్నారు. అదే విధంగా ఇండియా కూటమి పార్టీలు, నేతలు కూడా మద్దతు ఇస్తున్నారు. తెలంగాణ కోసం పార్లమెంటులో మోదీ సర్కార్?తో కొట్లాడుతామని ధర్నాకు వచ్చి అండగా నిలిచారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేసి దేశానికి రాహుల్ హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో కులగణన చేస్తామని తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చారని అంటూ, ఆ హామీ మేరకు 42శాతం చట్టం చేశామని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎలాగైనా సాధిస్తామన్నారు. దిల్లీలో ధర్నాకు వంద మంది ఎంపీలు, ఇండియా కూటమి పార్టీలు మద్దతు ఇచ్చాయన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం 4 కోట్ల మంది ముక్త కంఠంతో విజ్ఞప్తి చేశారు. జంతర్ మంతర్ వేదికగా మోదీ, ఎన్డీయేకు సవాల్ విసురుతున్నా. మా డిమాండ్‌ను ఆమోదిస్తారా?మిమ్మల్ని గద్దె దించాలా? మా ఆలోచనలు, బిల్లులను తుంగలో తొక్కే అధికారం మీకు ఎవరిచ్చారు? మోకాలడ్డేస్తున్నాయని ఫైర్ అయ్యారు. బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో మేం బిల్లులు ఆమోదిస్తే.. మా బిల్లును తుంగలో తొక్కే హక్కు మీకు ఎవరిచ్చారని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ పేరుతో కాంగ్రెస్ డ్రామాలేస్తుందని డ్రామారావు అంటుండు. కానీ డ్రామాలు ఆడేదే కల్వకుంట్ల ఫ్యామిలీ అని తెలంగాణ రాష్ట్రమంతా తెలుసని రేవంత్ కౌంటర్ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులకు అసెంబ్లీలో మద్దతు తెలిపిన బీఆర్ఎస్.. ఆ బిల్లులకు కేంద్రం ఆమోదం తెలపాలని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన మహాధర్నాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు.బీసీల ఓట్లు- మీకు అవసరం లేదా.. బలహీనవర్గాల పట్ల ఇదేనా మీ చిత్తశుద్ధి అని నిలదీశారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదించాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు నిలదీయట్లేదని ప్రశ్నించారు. తొక్కిపెట్టిందన్నారు. ఈ ధర్నాలు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యలే తదితరులు పాల్గొన్నారు.

మోదీ మన బద్ధశత్రువు.. బలహీనవర్గాలకు న్యాయం చేసే ఆలోచన ఆయనకు లేదు. ఆయన మోచేతి నీళ్లు తాగే కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామచంద్రరావుకు ఏమైంది?తెలంగాణలో మీరు బలహీనవర్గాలను ఓట్లు అడగలేదా?ప్రజలతో మీ అవసరం తీరిపోయిందా?పేరు బంధం తెగిన తెరాస పేగు బంధం కూడా తెలంగాణతో తెగిందా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈసందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మరోసారి విరుచుపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే.. ఆ రెండు పార్టీలు



హైదరాబాద్
గురువారం, 7 ఆగస్టు 2025

అక్షరకలం
తెలుగు దినపత్రిక


సినిమా
CINEMA



# ఉస్తాద్‌లోపవన్ షెడ్యూల్ పూర్తి

## దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి

పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి దర్శకుడు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు- తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు. ఇటీవలే 'హరిహర వీరమల్లు'తో పలకరించిన పవన్‌కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్తయినట్లు- హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు షేర్ చేస్తున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ - హరీశ్‌శంకర్) కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టు-కున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది రానుంది.






# విశ్వంభరలో ఆషిక రంగనా పోస్టర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న భారీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ మూవీ 'విశ్వంభర'. యంగ్ డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ డ్రామా, ఇప్పటివరకు వచ్చిన ప్రతి అప్డేట్‌తో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ ట్రీట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్న ఆషిక రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌కి వచ్చిన స్పందన చూస్తుంటే.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. పోస్టర్ అదిరిపోయింది, ఆషిక కళ్ళలో మ్యాజిక్ ఉంది, విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆమె అందాన్ని, క్యారెక్టర్ డెప్త్‌ను హైలైట్ చేస్తోంది. చిరు సరసన త్రిషతో పాటు-, సెకండ్ హీరోయిన్ ఈ కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ నటిస్తోంది. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్న యూవీ క్రియేషన్స్, ప్రమోషనల్ స్ట్రాటజీలో కూడా కొత్తదనం చూపించబోతున్నారు. బర్త్ డే పోస్టర్‌తో మొదలైన ఈ ప్రమోషన్ రన్ ఇక నుంచి రెగ్యులర్‌గా సాగనుందని సమాచారం. అందిస్తుండటంతో మ్యూజిక్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# భారత్-చైనా యుద్ధం ఆధారంగా 120 బహదూర్

బాలీవుడ్ నటుడు ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం '120 బహదూర్' . 1962లో జరిగిన భారత్-చైనా యుద్ధం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని రజనీష్ దర్శకత్వం వహిస్తుండగా.. పరమ వీర చక్ర పురస్కార గ్రహీత మేజర్ సైతాన్ సింగ్ భాటి పాత్రలో ఫర్హాన్ అక్తర్ నటించబో తున్నాడు. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. భాగ్ మిల్కా భాగ్ తర్వాత ఫర్హాన్ అక్తర్ మరోసారి బయోపిక్ చేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.






# పృథ్వీరాజ్‌ను వదిలి షారూఖ్‌కు అవార్డా

## జాతీయ చలనచిత్ర అవార్డులపై విమర్శలు

**జాతీయ చలన చిత్ర పురస్కారాల జాబితాలో ఉత్తమ నటుడి ఎంపికపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. 2023లో విడుదలైన సినిమాలకు గాను ఉత్తమ నటుడుగా బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్, ఉత్తమ సపోర్టింగ్ నటుడిగా విజయ రాఘవన్, బెస్ట్ సినిమాగా భగవంత్ కేసరి సినిమాలు అవార్డ్స్ అందుకున్నాయి. అలాగే వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ప్రకటించింది నేషనల్ అవార్డ్స్ జ్యూరీ. అయితే ఈ అవార్డ్స్ నేషనల్ జ్యూరీకి తలనొప్పులు తెచ్చింది.**

2023 బెస్ట్ యాక్టర్ గా జావాన్ సినిమాకు గాను షారుక్‌కు ఈ అవార్డు ప్రకటించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అదే ఏడాదిలో మళయాళంలో పృథ్వి రాజ్ సుకుమారన్ హీరోగా ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. ఈ సినిమాలో పృథ్వి రాజ్ నటనకు అవార్డు దక్కకపోవడంతో జ్యూరీపై విమర్శలు వచ్చాయి. వాస్తవంగా చూస్తే ఆడుజీవితంలో పృద్వి రాజ్ సుకుమారన్ నటన అద్భుతంగా ఉంటుంది. బ్రతుకు తెరువుకు దుబాయ్ వెళ్లిన ఓ సామాన్యుడు అక్కడ ఎడారిలో అనుభవించిన నరకం అనుభవించే క్యారక్టర్ లో పృద్వి రాజ్ అద్భుతంగా నటించాడు. ఇక జవాన్ సినిమాలో షారుక్ నటన గొప్పగా ఏమి ఉండదు. ఓ రొటీన్ రెగ్యులర్ కమర్షియాల్ సినిమాలో ఎలా ఉంటుందో అలా ఉంటుంది. ఈ విషయమై నేషనల్ జ్యూరీని ప్రశించగా జ్యూరీ సభ్యుడు ప్రదీప్ నాయర్ స్పందించారు. ఆడు జీవితంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటన ఆర్టిఫిషయల్ గా ఉంటుంది. సహజత్వ లేదని జ్యూరీ ఛైర్‌పర్సన్ అశుతోష్ గోవారికర్ తో పాటు సహా జ్యూరీ సభ్యులు పలువురు భావించడంతో పృథ్వీరాజ్ కు అవార్డు దక్కలేదని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. స్వప్రయోజనాల ముందు ఎంతటి అద్భుతమైన నటన కనబరించిన ఇలానే ఉంటుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# సినిమా ఫెయిల్యూర్‌కు రివ్యూలు కూడా ఓ కారణం

ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్యూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ- మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది.



# ములుగు జిల్లా ప్రజలకు క్యాన్సర్ వైద్యం కూడా అందుబాటులోకి...





**ములుగు జిల్లా ప్రతినిధి( అక్షర కలం ) ఆగస్టు 6 :**

ములుగు జిల్లా ప్రభుత్వ హాస్పటల్ కి బండారుపల్లి గ్రామానికి చెందిన గన్నేరు ప్రమీల అలాగే మల్లంపల్లి మండల%శీ% ఎండి గౌస్ పల్లి కి చెందిన ఇరువాలా ఆగాబాయ్ వీరు ఇద్దరు గతకొంతకాలంగా రొమ్ములో కణతులతో బాధపడుతూ ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కి రాగా జనరల్ సర్జరీ విభాగానికి చెందిన వైద్యులు పరీక్షలు చేసి ముక్క పరీక్ష (ఫైన్ నిడిల్ సైటలజీ) చేసి ప్రభుత్వ వైద్య కళాశాల పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ గీతా కి పంపించారు, వారు రొమ్ము క్యాన్సర్ గా నిర్ధారణ జరపగా ఇతర పరీక్షల ద్వారా (సిటీ స్కాన్ అల్ట్రా సౌండ్ స్కాన్ , మరియు ఎక్స్ రే పరీక్షల) స్టేజ్ 2బి గా గుర్తించి క్యాన్సర్ కణతిని తొలగించాలని నిర్ణయించారు.జనరల్ సర్జరీ విభాగ అధిపతి డాక్టర్ వినయ్ బాబు బృందం మరియు అనస్తీసియ విభాగ అదిపతి డాక్టర్ భారతి ఆధ్వర్యంలో హాస్పిటల్ వైద్య పర్యవేక్షకులు డాక్టర్ వలుపదాసు చంద్రశేఖర్ పర్యవేక్షణలో మొదటగా 1 ఆగస్టు 2025 న మరియు గన్నేరు ప్రమీల కి 5 ఆగస్టు 2025 రోజున విజయవంతంగా ఆపరేషన్ (రాడికల్ మాస్టెక్టమి) చేయటం జరిగింది, ప్రస్తుతము ఇద్దరు పేషంట్ల ఆరోగ్య పరిస్థితి కుదురుగా ఉంది, త్వరలోనే వారిని డిశ్చార్జ్ చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నారు, ఈ విధమైనటువంటి కీలకమైన ఆపరేషన్ ని ములుగు జిల్లా ప్రజలకి క్యాన్సర్ వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చినందుకు జిల్లా మంత్రివర్యులు శ్రీమతి దనసరి సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ కి మరియు వైద్య విద్యా సంచాలకులు సంబంధిత వైద్య బృందాలను అభినందించారు.

# తెలంగాణ రిజర్వేషన్ పోరాటానికి మా మద్దతు

### మహాధర్నాకు హాజరై సంఘీభావం ప్రకటించిన కనిమొళి

**న్యూఢిల్లీ,**

బీసీ రిజర్వేషన్లు పెంపుకోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న పోరాటానికి డీఎంకే మద్దతు ఇస్తోందని ఆ పార్టీ ఎంపీ కనిమొళి అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటా కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరుగుతోన్న మహాధర్నాకు హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కనిమొళి.. రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలకు అన్ని స్థాయిల్లో తమ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్‌కు డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ ఒక పెద్ద తప్పును సరి చేస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కేంద్రం అభివృద్ధిని అడ్డుకుం టోందని విమర్శించారు. ప్రజల యోగక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ మద్దత్తుగా ఉంటామన్నారు. రిజర్వేషన్ల పరిమితిని తక్షణమే సవరించాలని డిమాండ్ చేశారు కనిమొళి.. తరతరాలుగా వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తమిళినాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నా యని చెప్పారు. పెరియార్ కాలం నుంచి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ ఉందన్నారు. దేశంలో పోరాటం చేసి రిజర్వేషన్లు పెంచుకున్న ఏ-కై-క రాష్ట్రం తమిళనాడు అని తెలిపారు. పార్లమెంటు-లో కూడా ఈ అంశంపై తెలంగాణ ఎంపీలు చేసే పోరాటానికి డీఎంకే మద్దతు ఉంటుందన్నారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం ఆమోదించాలనే డిమాండ్ తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆగస్టు 6న జంతర్‌మంతర్ దగ్గర మహా ధర్నా నిర్వహిస్తోంది. ఇప్పటికే డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తో పాటు- మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని బీసీ నేతలు, బీసీ సంఘాల నాయకులంతా హాజరయ్యారు.

# కులగణనతో దేశానికి తెలంగాణ రోల్ మాడల్

### 42శాతం రిజర్వేషన్తలో వారికి అండగా నిలబడ్డాం

### బిసి కోటా బిల్లును తొక్కిపెట్టిన మోడీ ప్రభుత్వం

### ఢిల్లీ మహాధర్నాలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**న్యూఢిల్లీ,**

తెలంగాణలో కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదించామని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. కులగణన చేసి దేశానికే తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించి పంపిన బీసీ కోటా బిల్లులను ప్రధాని మోడీ నాలుగు నెలలుగా తొక్కిపెట్టారని విమర్శించారు. బీసీ కోటా బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపితే రాహుల్ గాంధీకి క్రెడిట్ వస్తుందని ప్రధాని మోడీ భయమని ఎద్దేవా చేశారు.ఢిల్లీలో టీ-పీసీసీ చేపట్టిన బీసీ మహాధర్నా చూసైనా కేంద్రంలోని మోడీ సర్కార్ కు కనువిప్పు కలగాలని..మోడీ తల్చుకుంటే సాయంత్రాని కే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని డిమాండ్ చేస్తూ టీ-పీసీసీ ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ కోటా బిల్లు తేవటం చారిత్రాత్మకమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయం తీసుకున్న మొనగాడు సీఎం రేవంత్ రెడ్డి అని.. ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. బీసీ కోటా బిల్లుతో మోడీ పరేషాన్లో ఉన్నారని అన్నారు. ఇన్నాళ్లు బీసీలకు రిజర్వేషన్లు అడిగితే ఏ లెక్కన అడుగుతున్నారని అన్నారు. ఇప్పుడు కుల గణన చేసి ఆ లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని అడుగుతున్నామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో కులగణన చేసి అసెంబ్లీలో ఆమోదించామని.. ఇప్పుడు దేశంలోని బీసీలంతా తెలంగాణ వైపు.. రేవంత్ వైపు చూస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ఎక్కడ మాట్లాడినా.. తెలంగాణ వైపు చూడండి.. రేవంత్ వైపు చూడండి అని చెప్తున్నారని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బీసీ కోటా బిల్లులను నాలుగు మాసాలుగా కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందని ఫైర్ అయ్యారు.

# హైదరాబాద్‌లో డికె శివకుమార్

### మర్యాదపూర్వకంగా కలిసిన రాజగోపాల్

**హైదరాబాద్,**

కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో బస చేసిన డికెతో ఓ ప్రైవేట్ హోటల్లో.. భేటీ అయ్యారు. రాజగోపాల్ రెడ్డి, డీకే శివకుమార్‌కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు. అయితే తాజాగా రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రి పదవి ఇస్తానంటేనే కాంగ్రెస్‌లోకి వచ్చా అని తెలిపారు. కాంగ్రెస్‌లో తనని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి ఎంపీని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ పెద్దలు చెప్పారని కుండబద్దలు కొట్టారు. ప్రజల కోసం మరోసారి పదవీ త్యాగాని-కై-నా రెడీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే గత కొన్నిరోజులుగా.. సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్, రాజగోపాల్ రెడ్డిల భేటీ- ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే గురువారం డీకే శివకుమార్, సీఎం రేవంత్ రెడ్డిని కలవనున్నట్లు- సమాచారం.

# ప్రధాని మోడీ చైనా పర్యటన ఖరారు

### ఆగస్టు 31 నుంచి రెండ్రోజుల పర్యటన

**న్యూఢిల్లీ,**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటన ఖరారైంది. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకూ.. రెండు రోజుల పాటూ చైనాలో ప్రధాని పర్యటించనున్నారు. అక్కడ టియాంజిన్‌లో జరగనున్న షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఇక చైనా పర్యటన అనంతరం ప్రధాని మోదీ జపాన్ పర్యటనకు వెళ్లనున్నారు. 2019 గాల్వాన్ ఘటన తర్వాత ప్రధాని మోదీ చైనా పర్యటకు వెళ్తుండటం ఇదే తొలిసారి. మరోవైపు భారత్‌పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల వేళ మోదీ చైనా పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.

# సంధ్యథియేటర్ తొక్కిసలాట ఘటన

### తెలంగాణ సిఎస్‌కు ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసు

**హైదరాబాద్,**

అల్లు అర్జున్ పుష్ప-2' సినిమా విడుదల సందర్భంగా హీరో అల్లు అర్జున్ అతిథిగా వచ్చారు. దీంతో తమ అభిమాన హీరోను చూస్తేందుకు వేల సంఖ్యలో ఫ్యాన్స్ అక్కడకు వచ్చారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగి.. ఒక మహిళ ప్రాణాలు కోల్పోయింది. తాజాగా ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ సిఎస్‌కు జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. సంధ్య థియేటర్ ఘటన దర్యాప్తుపై ఎన్‌హెచ్‌ఆర్‌సి అసహనం వ్యక్తం చేసింది. ఈ ఘటనపై పోలీసులు సమర్పించిన నివేదికపై అసంతృప్తి తెలిపింది. బాధిత కుటు-ంబానికి పరిహారం రూ.5 లక్షలు ఇచ్చేలా ఆదేశాలు ఎందుకు ఇవ్వకూడదో చెప్పాలని కమిషన్ అడిగింది. షోకు పోలీసులు అనుమతి లేదని రిపోర్టులో తెలిపారని.. అనుమతి లేకుంటే నటు-డు, అభిమానులు ఎందుకు వచ్చారో తెలియట్లేదు అని పేర్కొంది. ముందే చర్యలు తీసుకుంటే తొక్కిసలాట జరిగేది కాదని తెలిపింది. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి ఆరు వారాల్లో మరో నివేదిక ఇవ్వాలని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా చేయాలని హైదరాబాద్ సిపికి ఆదేశాలు జారీ చేసింది.

జివిఎంసిలో వైకాపాకు షాక్

# స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో కూటమి గెలుపు

### 10 స్థానాల్లో కూటమికి 9..వైకాపాకు ఒకటి

**విశాఖపట్నం**

విశాఖపట్నం మహా నగర పాలక సంస్థ (జీవీఎంసీ) మేయర్, డిప్యూటీ- మేయర్ పీఠాలను ఇప్పటికే కూటమిలోని పార్టీలు కైవసం చేసుకోగా, బుధవారం తాజాగా జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల ఫలితాల్లో సైతం మెజార్టీ స్థానాలు కూటమిలోని పార్టీ అభ్యర్థులకే దక్కాయి. మొత్తం 10 స్థానాల్లో తొమ్మిది కూటమి.. కేవలం ఒక్క స్థానం మాత్రం వైసీపీకి దక్కింది. అంటే 8 స్థానాల్లో టీడీపీ, ఒక్క స్థానంలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. వైసీపీ అతి కష్టం మీద ఈ సీటును గెలుచుకుందని తెలుస్తోంది. ఇక ఈ జీవీఎంసీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని వైసీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే గతేడాది స్టాండింగ్ కమిటీ- ఎన్నికలలో కూటమి క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. కానీ ఈ సారి మాత్రం కూటమి తొమ్మిది స్థానాలను -కై-వసం చేసుకుంది. ఈ రోజు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 వరకు ఈ ఓటింగ్ పక్రియ జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 92 మంది తమ ఓటు హక్కు వినియోగిం చుకున్నారు. అయితే ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగినట్లు- తెలుస్తుంది. అందుకే వైసీపీ ఘన విజయం సాధించిందనే వాదన వినిపిస్తోంది. ఎందుకంటే.. గతేడాది జరిగిన ఇవే ఎన్నికల్లో 10కి 10 స్థానాలు కూటమిలోని పార్టీలు గెలుచుకున్నాయి. కానీ ఈ సారి ఒక స్థానాన్ని కూటమి కోల్పోయింది. ఇక ఈ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందడంతో కార్పొరేషన్ కార్యాలయం వద్ద పండగ వాతావరణం నెలకొంది. అలాగే ఒక్క స్థానాన్ని ఎందుకు కోల్పోయామనే అంశంపై సైతం సమీక్షించు కుంటామని కూటమిలోని పార్టీల నేతలు పేర్కొన్నారు. దీంతో జీవీఎంసీలో కూటమి పార్టీల ఆధిపత్యం కొనసాగుతున్నట్లు అయింది.

# బసి బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు

### ఎక్స్ వేదికగా రాహుల్ వెల్లడి

**న్యూఢి÷-లీ,**

కులగణన ఆధారంగా సామాజిక న్యాయం కోరుతున్నామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దిల్లీలో తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బీసీ ధర్నాపై ఆయన 'ఎక్స్' వేదికగా స్పందించారు. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదించాలనే డిమాండ్‌తో ధర్నా జరిగినట్లు చెప్పారు. కాంగ్రెస్ మహాధర్నాకు రాష్ట్రపతి స్పందిస్తారని ఆశిస్తున్నా. బీసీ బిల్లును రాష్ట్రపతి ఆమోదిస్తే గొప్ప ముందడుగు అవుతుంది. ఈ పోరాటం కేవలం తెలంగాణ కోసమే కాదు.. దేశంలోని అణగారిన వర్గాలందరి కోసం. ఈ ధర్నాకు హాజరైన ఇండియా కూటమి నేతలకు ధన్యవాదాలని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

# రిజర్వేషన్లపై అవగాహన లేని బిజెపి

రిజర్వేషన్ల ధర్నాతో బిజెపి కళ్లు తెరవాలి

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ

న్యూఢిల్లీ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం జంతర్ మంతర్ చలో ఢిల్లీ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణఅన్నారు. ఈ ధర్నాతో బిజెపి కళ్లు తెరవాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోసం తమ పోరాటం ఆగబోదన్నారు. ఈ మహాధర్నాకు 50 మంది కాంగ్రెస్ ఎంపీలు మద్దతిచ్చారని చెప్పారు. బీజేపీకి రిజర్వేషన్లు అంశంలో క్లారిటీ లేదన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఇస్తూ.. తెలంగాణలో అడ్డుకుంటాం అంటున్నారని ఫైర్ అయ్యారు. రిజర్వేషన్ల కోసం తమపోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. తెలంగాణ బీజేపీ నేతలకు రిజర్వేషన్లపై క్లారిటీ లేదన్నారు. బీసీలకు రిజర్వేషన్ ఇస్తే అడ్డుకుంటామని బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు. బీజేపీ తెలంగాణ నేతలు పార్టీ సమావేశాలు పెట్టుకుని రిజర్వేషన్ అంశాల్లో క్లారిటీ- తీసుకోవాలని సూచించారు. ప్రజలకు బీసీలకు ఏ విధంగా న్యాయం చేయాలో బీజేపీ నాయకులు ఆలోచన చేయాలన్నారు. బీసీలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను కేంద్రం ఆమోదించాలనే డిమాండ్ తో సీఎం రేవంత్ ÷డ్డి నేతృత్వంలో ఆగస్టు 6న జంతర్‌మంతర్ దగ్గర మహా ధర్నా జరుగుతోంది. ఇప్పటికే డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ హేశ్ కుమార్ గౌడ్ తో పాటు- మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీలోని బీసీ నేతలు, బీసీ సంఘాల నాయకులంతా హాజరయ్యారు.

# సిరాజ్ టీమిండియా మెక్‌గ్రాత్

### వెంకటపతి రాజు ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌పై మాజీ క్రికెటర్, తెలుగు తేజం వెంకటపతి రాజు ప్రశంసల జల్లు కురిపించారు. ఇంగ్లండ్ గడ్డపై సిరాజ్ అద్భుత ప్రదర్శన కనబర్చాడని కొనియాడారు. సిరాజ్‌ను మెక్‌గ్రాత్‌తో పోలుస్తూ సునీల్ గవాస్కర్ ప్రశంసించాడని గుర్తు చేశారు. ఓవల్ వేదికగా ఐదు రోజుల పాటు ఉత్కంఠగా సాగిన పోరులో పడిలేచిన టీమిండియా 6 పరుగుల తేడాతో గెలుపొందింది. హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్(5/104) అద్వితీయమైన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. 374 పరుగుల లక్ష్యచేధనలో 339/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో సోమవారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్.. సిరాజ్ ధాటికి 367 పరుగులకు ఆలౌటైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ కాగా.. ఇంగ్లండ్ 247 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 396 పరుగులు సాధించింది. ఈ విజయంపై మైఖేల్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన వెంకటపతి రాజు.. సిరాజ్‌పై ప్రశంసల జల్లు కురిపించాడు. 'మహ్మద్ సిరాజ్ అద్భుతంగా ఆడాడు. ఈ సిరీస్‌లో ఐదు టెస్ట్ మ్యాచ్‌లూ ఆడిన ఏకైక పేసర్ అతనే. ఇది చాలా గొప్ప విషయం. సునీల్ గవాస్కర్ కూడా అతన్ని కొనియాడారు. సిరాజ్‌ను గ్లెన్ మెక్‌గ్రాత్‌తో పోల్చారు. ఇది సిరాజ్ సామర్థ్యాన్ని తెలియజేస్తోంది. కీలక సమయాల్లో అతను పట్టుదలతో బౌలింగ్ చేశాడు. ఇది అంత సులువు కాదు. ఎంత పెద్ద సవాల్ ఎదురైతే.. సిరాజ్ అంత బాగా రాణిస్తాడు.హ్యారీ బ్రూక్ క్యాచ్ చేజార్చిన తర్వాత.. సిరాజ్ పుంజుకున్న తీరు అద్భుతం. అతను చేసిన పోరాటం ప్రశంసనీయం. నిలకడగా బౌలింగ్ చేయడం అంత సులువు కాదు. మిగతా బౌలర్లంతా మధ్య మధ్యలో బౌలింగ్ చేశారు, కానీ సిరాజ్ ఆఖరి వరకు నిలకడగా బౌలింగ్ చేశాడు. ఇంగ్లండ్ కండిషన్స్‌లో ఆడటం బిగ్ ఛాలెంజ్. భారత్ ఇంత బాగా ఆడుతుందని ఎవరూ ఊహించలేదు. కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా బ్యాటింగ్ చేసిన తీరు అద్భుతం.యశస్వి జైస్వాల్ కూడా బాగా ఆడాడు. కానీ ఇంకా కొంచెం పరిణితి చెందాలి. భవిష్యత్తులో అతను చాలా పరుగులు చేస్తాడని భావిస్తున్నా. ఈ సిరీస్‌లో వెనుకంజలో నిలిచినా.. టీమిండియా అద్భుతంగా పుంజుకుంది. ఈ గెలుపుతో టీమిండియాపై అంచనాలు పెరిగాయి.'అని వెంకటపతి రాజు చెప్పుకొచ్చారు.

# పోలవరం పునరావాసానికి నిధులివ్వరు

### గగ్గోలు పెడుతున్న కాంట్రాక్టర్లు

### రెండేళ్లుగా రూ.184 కోట్లు బకాయి

**అమరావతి :**

పోలవరం ప్రాజెక్టులో సహాయ పునరావాస పనులకు కష్టాలు తీరడం లేదు. చేసిన పనులకు బిల్లులు రాక చిన్నచిన్న కాంట్రాక్టర్లు గగ్గోలు పెడుతున్నారు. గత రెండేళ్లుగా ఎన్ని పర్యాయాలు విజ్ఞప్తులు చేసుకున్నా నిధులు విడుదల కావడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా తమకు రావాల్సిన నిధులపై ఆర్థికశాఖకు మొరపెట్టుకుంటూ సుదీర్ఘ లేఖ రాశారు. పనులు చేసేందుకు తీసుకున్న రుణాలతో కష్టాల్లోకి చేరుకుంటున్నామని, వాటిని తీర్చలేక సతమతమవుతున్నామని వారు చెబుతున్నారు. పునరావాస కేంద్రాల పనులకు 2022 ఆగస్టు నుంచిప నిధులు విడుదల కావడం లేదు. మొత్తం రూ.184 కోట్ల వరకు తమకు రావాల్సి ఉందని కాంట్రాక్టర్లు పేర్కొన్నారు. 2015-16 నాటి ధరల ప మేరకే ఇప్పటికీ పనులు చేస్తున్నామని, నిర్మాణ వ్యయం భారీగా పెరిగిపోయినా కొత్త రేట్లు అమలు కావడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్నుంచి ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల్లో సవరణలు లేకపోవడంతో ఆర్థికంగా కూడా నష్టపోతున్నామని వారు లేఖలో పేర్కొన్నారు. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన తరువాత ఇదే పరిస్థితి కొనసాగడం ఆందోళన కలిగిస్తోందని వారు వాపోతున్నారు.

## పెండింగ్లో 80 బిల్లులు

చేసిన పనులకు సంబంధించి ఇప్పటి వరకు 80 వరకు బిల్లులు ఆర్థిక శాఖ వద్దనే పెండింగ్లో ఉన్నాయి. ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఈ పనులు చేశామని వారు అంటున్నారు. ఈ బిల్లులు రిజర్వు బ్యాంకు వద్దనే పెండింగ్లో ఉన్నట్లు వారు చెబుతున్నప్పటికీ, వాటిని పరిష్కరించాల్సింది మాత్రం రాష్ట్ర ఆర్థికశాఖేనని తెలుస్తోంది. గతంలో కాంట్రాక్టర్ల ఒత్తిడి మేరకు కేవలం రూ.16.27 కోట్లు చెల్లించి చేతులు దులుపుకొన్న అధికారులు మిగిలిన బిల్లులపై మాత్రం ఇప్పటికీ స్పందించడం లేదు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపించి తమకు రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలి...

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.






**ములుగు జిల్లా ప్రతినిధి ( అక్షర కలం ) ఆగస్టు 6 :**

బుదవారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ 9వ తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు వివిధ సబ్జెక్టులలో ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్న తీరును గమనించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి, అలాంటి వారి పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వంట గది, స్టోర్స్ రూమ్ తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఉడకబెట్టిన కోడి గుడ్డును అందించాలని ఆదేశించారు. విద్యార్థులు అందరూ తరగతులకు ప్రతిరోజూ హాజరయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక గోల్ పెట్టుకోవాలని దానిని సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులు, వంట ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. భోజనం మంచిగా ఉంటుందా ?లేదా ? అని విద్యార్థులను ప్రశ్నించగా బాగా ఉంటుందని విద్యార్థులు కలెక్టర్ కు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో ఫుడ్ కమిటీ చాలా కీలక పాత్ర పోషించాలని, తప్పనిసరిగా కమిటీ సభ్యులు భోజనం తిని మంచిగా ఉందని నిర్ధారణ చేసిన తర్వాతే విద్యార్థులకు భోజనం వడ్డించాలని ఆయన సూచించారు. రోజూవారీ మధ్యాహ్న భోజనం రుచి చూసి టేస్ట్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

# చెక్కు అందజేసినతెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి....



**( అక్షర కలం ) ఆగస్టు 6 :**

ఉరుమడ్ల గ్రామానికి చెందిన పంతంగి రామచంద్రయ్య గారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన 17,500 రూపాయల చెక్కును వారికి అందజేసిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఛైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు ఈ కార్యక్రమమం లో వారి వెంట మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ %వీూజ% పోలగోని స్వామి ,సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, మర్రి రమేష్, కురుపటి లింగయ్య పాకాల దినేష్, ఉయ్యాల నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు .

# ప్రతి నెల అర్హులందరికీ పెన్షన్ అందే విధంగా చూడాలి.

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రతినిధి ( అక్షర కలం) ఆగస్టు 6 :**




ప్రతి నెల అర్హులందరికీ పెన్షన్ అందే విధంగా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చేయూత పెన్షన్ అమలుపై ఎంపీడీవోలకు , మున్సిపల్ కమిషనర్, పంచాయతీ కార్యదర్శులకు, బిల్లు కలెక్టర్లు మరియు పోస్టల్ డిపార్ట్మెంటకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పెన్షన్ కు అర్హత ఉన్న వారందరినీ ప్రతి నెల పెన్షన్ ఇప్పించే విధంగా కృషి చేయాలని అనహరులను గుర్తించి పెన్షన్ నుండి తొలగించాలని అలాగే ముఖచిత్రం ద్వారా పెన్షన్ ఇవ్వడం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముందుగా టీజీ సెర్ప్ పెన్షన్ డైరెక్టర్ గోపాల్ రావు , అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ ఎం సంపత్ రావు చేయూత పెన్షన్ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి డిపిఓ దేవ్ రాజ్, అదనపు డి ఆర్ డి ఓ గొట్టే శ్రీనివాస్, ములుగు మున్సిపాల్ కమీషనర్ సంపత్, టీజీ ఆన్లైన్ ప్రతినిధి రాజు, జిల్లాలోని ఎంపీడీవోలు, సెర్ప్ డిపిఎంలు, ఏ పి ఎం లు, సి సీలు, పంచాయతీ కార్యదర్శులు హాజరైనారు.



# రోజు రోజుకు వయోవృద్ధుల సమస్యలు పెరిగిపోతున్నాయి

**తల్లిదండ్రులు తమ కష్టార్జితంతో సంపాదించిన ఆస్తులను ముందుగానే తమ పిల్లలకు పంచి ఇవ్వడమే ముఖ్య కారణం.మరియు ఆడపిల్లలకు ముందుగానే అధిక కట్నాలు ఇవ్వడం, తదుపరి తల్లిదండ్రుల ఆస్తుల పంపకాల కొరకు కొట్లాడుకోవడం జరుగుతుంది. ఆడపిల్లలకు కూడా తల్లిదండ్రుల ఆస్తిలో హక్కు చట్టం వచ్చిన తదుపరి తల్లిదండ్రులు ఆస్తుల పంపకాల సమస్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. పంపకాలంలో వచ్చే కలహాలతో పిల్లలు తమ తల్లిదండ్రులను బలి పశువులను చేస్తున్నారు. తల్లిదండ్రులను గౌరవించే దేశాల్లో మన భారతదేశం 70 వ స్థానంలో నిలిచింది అని అధినేతలు తెలపడం మనము ఏ స్థాయికి దిగజరామో అర్థమవుతుంది. మన దేశంలో హిందు సంస్కృతిలో తల్లిదండ్రులను గౌరవించి పూజించే సంస్కృతి, సంప్రాదాయం ఉన్నప్పటికి ప్రపంచంలో అంత దిగువ స్థాయిలో ఎందు కున్నామో ఆలోచించాల్సిన అవసరం ఉన్నది.**



తల్లి,తండ్రి,గురువు,తర్వాతనే దైవానికి స్థానమిచ్చాము. 9 మాసాలు తన కడుపులో ఉన్నప్పుడు ఎన్ని బాధలు అనుభవించిన తర్వాత మనం అమ్మ గర్భం నుండి బయటకు వచ్చిన క్షణం నుండి ఆమె అనుభవించిన కష్టమంత మరిచిపోయి తానేంతొ సంతోషిస్తూ,మనలను దైవంగా



కాపాడుతుంది. ఆ భగవంతున్నీ మనం స్వయంగా చూడలేము తల్లిదండ్రులు మనం దైవాన్ని చూడగలుగుతున్నాము. వారు ఎన్నికష్టాలు పడిన మనం సంతోషన్గా జీవించాలని చూస్తున్నందుకే మనకు కనిపించే దైవంగా భవిస్తున్నాము.మనకు ఏ చిన్న కష్టం వచ్చినా మనం తలుచేది దైవంగా ఉన్న అమ్మని తలుచుకుంటాము.కానీ మనకు వయసు పెరుగుతూ ఉంటే వివాహమైన తర్వాత ఆమెను మరిచి పోతున్నాం. ఆమె మన కొఅకు పాటుపడిన కష్టాలన్నీ మర్చిపోయి దూరంగా ఉంచు తున్నాము.అయినప్పటికీ ఆమె మనలను ప్రేమిస్తూనే ఉంటుంది.మనం ఉన్నత స్థాయికి ఎదగాలని క్షణ క్షణం తపిస్తుంది.కానీ మననుండి ఎలాంటి ప్రతిఫలన్నీకూడా అదించని దేవత అమ్మ మాత్రమే.మనం వృద్ధిలోకి వస్తే మొదలుగా సంతోషించేది అమ్మ మాత్రమే,అలాగే మనకేమయిన కష్టాలు,ఇబ్బందులు,బాధలు వస్తే మొదటిగా బాధపడేది అమ్మే.అందుకే మనమేన్ని జన్మలెత్తిన అమ్మ రుణాన్ని తీర్చుకోలేము.ఏ వస్తువైన బజారులో డబ్బు చెల్లించి కొనగలము,కానీ ఎంత డబ్బు పెట్టిన కోనలేనిది అమ్మ ప్రేమను మాత్రమే అని నేటి యువత ఆలోచించాలి. అమ్మ అనేది ఓ అమూల్యమైన సంస్థ,అంటే ప్రేమ, బాధ,సంతోషం,కోపం,భావోద్వేగం తనలోనే దాచుకునే దేవత మన అమ్మ మాత్రమే.అందుకే అమ్మ మన తొలి దేవత.అలాంటి అమ్మకు వృద్ధాప్య మొస్తే ఆమె మనపై చూపిన ప్రేమను,ఆమె మన కొఅకు అనుభవించిన బాధలను మర్చిపోయి భార్య మాటలు విని ఇంటినుండి బయటకు త్రోసియ్యటమో, వృద్ధాశ్రమాల్లో చేర్పించి ఆనందిస్తున్న దౌర్భాగ్యులుగా మారుతున్నాము.మనము



మాతృదేశం,మాతృభాష అని మనకు ప్రాధాన్యత ఇచ్చిన సంస్కృతి నుంచి వచ్చాము అనే భావన మర్చిపోయి పాశ్చాత్య సంస్కృతిని అవలంభిస్తున్నాము. అమ్మ పాలుతాగి బలువంతులైన మనం పెద్ద వారమైన తర్వాత అమ్మ మనకు అడ్డు వస్తుందని భార్య మాటలు విని ఆమెను దూరం పెట్టె నీచాభిప్రాయనికి వస్తున్నాము.మనకు ఉపిరి పోసి జన్మనిచిన అమ్మను మనం పెద్దవారమైన తర్వాత ఆమెను మర్చిపోవటం ఎంత దూరదృష్టమో మరి.మనం నేడు అమ్మను మన వెంట ఉండనిస్తే మనకేదో స్వాతంత్ర ము పోతుందని భావించి అమ్మా అంటేనే ఏదో పాపం అంటుకుందనే నీచానికి దిగజరుతున్నము అనే దుష్ట వ్యవస్థలోకి దూరి,దూర్వ్యవస్తాను

నేటి యువత చూస్తుంది.అమ్మ మనలను కనిపెంచి పెద్దవారిని చేసిన విషయాలన్నింటిని తుంగలో తొక్కి ఆమెకు బుక్కెడు బువ్వ పెట్టడం లేదు వృద్ధాప్యంలో ఆమెకు సహాయం చేయకుండా కనీసం ఆమె నిర్మించుకున్న గృహాన్ని కూడా దౌర్జన్యంగా అమె నుండి లాక్కొని బయటకు పంపిస్తే ఎవరు సహాయం అందిస్తారని ఆలోచన మర్చిపోయి ఆమెను వీధులపలు చేయటం ఎంతవరకు సమంజసమొ ఒక్కసారి ఆలోచించే సమయం కూడా మన మస్సుకు ఇవ్వలేకపోతున్నాం. మనలను నవమాసాలు మోసి కనిపెంచిన అమ్మను ఆమె వృద్ధాప్యంలో మంచిగా చూసుకున్న వాడికి అదేవుడు సకల సంతోశాలు కలిగించడానికి ఆలోచిస్తాడు, తల్లిదండ్రులను మనతోనే ఉచుకొని కనీసం వారానికి ఒక్కరోజు దేవాలయనికి, ,బజారుకు,మన మిత్రులు,బంధువు ల ఇండ్లకు తీసుకెళ్లి ఆమెను సంతోష పెట్టాలి.అప్పుడే అమ్మ ఎంతో సంతోషిస్తుంది,అంతే కాదు వృద్ధాప్యంలో ఉన్న ఆమెను మీరైన లేక మీ మిత్రుల ఎవరి ద్వారానైన తీర్ధ యాత్రలకు పంపిస్తే ఆమె మానసికంగా ఎంతో సంతోషంగా ఉంటుంది.ఆమె ప్రేమ,త్యాగం మనమేన్ని జన్మలెత్తిన తీర్చుకోలేము.అలాంటి అమ్మను పూజిస్తేనే భగవంతుడు మనకు అన్ని రంగాలలో తొడునీడగా ఉంటాడు.మన కుటుంబాలు ఒంటరిగా జీవిస్తుంటే అమ్మప్రేమను మర్చిపోకుండ ఆమెను సంతోషన్గా ఉండేలా చూడాలని భావిస్తే తిరిగి మనకు ఉమ్మడి కుటుంబ వ్యవస్థ తిరిగి రావాలని కోరుకోవడం ఎంతో అవసరమని భవించైనానాడే మన కుటుంబాలన్ని ఆనందంగా ఉంటావి.వెంటనే మనమంతా పాశ్చాత్య నాగరికతకు స్వస్తి చెప్పి మన సంస్కృతిని పునరుద్ధరించుకున్న నాడే మనతోపాటు మనదేశం అభివృద్ధి చెందుతుంది. మనము సుఖసంతోషాలతో జీవించాలంటే మన తల్లితండ్రులను కాపాడుకోవాల్సిన బాధ్యత నెరవేర్చిన నాడే భగవంతుని ఆశీస్సులు మనకీ లభిస్తాయని మర్చిపోరాదు. వయోవృద్ధులను గౌరవిస్తూ మర్యాద ఇచ్చే గొప్ప సాంప్రదాయం సుకున్న సంస్కృతి మన తెలంగాణలో ఉన్నది.ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు వారు చేసిన అలుపెరుగని కృషి ఎన్నటికీ మరవద్దు.ఈ మధ్యకాలంలో అనేకమంది యువకులు జీవన మృతి కోసం మెరుగైన జీతభత్యాల కోసం ఉద్యోగన్వేషణలు ఇతర ప్రాంతాలకు వలసపోయి అక్కడ స్థిర నివాసం ఏర్పరచుకోవడం జరుగుతుంది.దీనివలన ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమై వయోవృద్ధులు అనుకోని సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుంది. నిర్లక్ష్యం చేయబడిన వయోవృద్ధుల పరిస్థితులను చక్కదిద్ది ఎందుకు వారికి అవసరమైన సామాజిక భద్రత ఆరోగ్య పరిరక్షణ సురక్షితమైన ఆశ్రమం ఆశ్రయం బలవర్ధక ఆహారం సరియైన దుస్తులు మంచినీరు మరియు సంస్థపరమైన శ్రద్ధ మొదలైన దృష్టిలో ఉంచుకొని మన ప్రభుత్వం ఆసరా పెన్షన్ ఆరోగ్యశ్రీ ,కంటి వెలుగు లాంటి మరెన్నో పదకాలు అమలు చేస్తున్నది. 2007 సంవత్సరంలో భారత ప్రభుత్వం పేరెంట్స్ మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2007 అమలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2011లో ఈ చట్టం యొక్క ప్రయోజనాలు తెలంగాణ మరుమూల పల్లెల్లో కూడా అమలు చేయాల్సిన అవసరం గుర్తించి పేరెంట్స్ మరియు వయోవృద్ధుల సంక్షేమ చట్టం 2011 ప్రవేశపెట్టింది. ఈ చట్టాన్ని మరియు నియమాలను ప్రభావంతంగా అమలు చేయడానికి మరియు సరి అయిన దిశలో సంబంధిత శాఖలకు సమన్వయపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో వయోవృద్ధుల కౌన్సిల్స్ మరియు స్థానిక సమస్యలు పరిష్కారం కోసం జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.వయోవృద్ధులకు త్వరితగతిన న్యాయం జరగడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రెవెన్యూ డివిజనుల నందు సీనియర్ సిటిజన్స్ ట్రిబనల్స్ ను మరియు జిల్లాలో అప్పిలేట్ ట్రిబ్యునల్ స్థాపించడం జరిగింది.కానీ ఇవి ఆచరణలో వయోవృద్ధులకు సకాలంలో మేలు చేకూర్చడం లేదు. ఈ చట్టం చేసి 18 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అన్ని రెవెన్యూ డివిజన్లో సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయలేదు ఒకే ఒక్క అధికారి వచ్చిన పిటీషన్స్ పై ఇలాంటి చర్య తీసుకోవడం లేదు. తల్లిదండ్రుల మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం మరియు నియామకాలు క్రింద న్యాయం కోరుతూ సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ నందు నమోదు చేయబడుతున్న పిటిషన్స్ లేదా ఇతర అంశాలు త్వరగా పరిశీలన చేయబడి మరియు పరిష్కరించడానికి నిరంతర పర్యవేక్షణ కరువు అవుతుంది. వయోవృద్ధులకు సులభంగా సహాయం అందించడానికి ప్రత్యేకమైన ఒక ఉచిత సహాయక కేంద్రం 14567 ఎల్డర్ లైన్ మరియు ఒక వెబ్సైట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఎల్డర్ లైన్ ఫోన్ కూడా ఈ మధ్య వయోవృద్ధులకు అందుబాటులో ఉండడం లేదు. హెల్ప్ లైన్ కి చెప్పిన కేసులు పరిష్కారం కావడం లేదు.అలాంటివి మరి ఎన్నో వయోవృద్ధుల అవసరాలకు తగ్గ వ్యవస్థలను మరియు సంస్థలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నది. వయోవృద్ధులకు ఈ చట్టం పట్ల అవగాహన లేకపోవడం మరియు చట్టం యొక్క నిబంధనల గురించి తెలియకపోవడం వలన ఎన్నో సమస్యలతో నిస్సహాయంగా బాధపడుతున్నారు.ఈ సవాలును ఎదురుకోవడానికి వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఈ చట్టాన్ని మరియు దీని నియమాలను ఎప్పుడు కప్పుడు గ్రామ స్థాయిలో అంగన్వాడి,రెవెన్యూ మరియు పోలీసులచే విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. తమ సొంత సంపాదనతో తమను తాము పోషించుకోలేని వృద్ధులు తమ పిల్లలనుండి తమకు కావలసిన వసతి,ఆరోగ్యం, ఆహారం తదితర ఖర్చుల కొరకు మెయింటెనెన్స్ ఖర్చులు కోరవచ్చు,దీని కొరకు మీ సమీపంలోని,%=ణూ% కార్యాలయంలో సంప్రదించినచో అక్కడ మీకు కావలసిన న్యాయ సహాయం చేయబడును.మీరు మెయింటినెన్స్ కొరకు పెట్టిన పిటిషన్ సీనియర్ సిటిజన్స్ ట్రిపినల్ ద్వారా 60 రోజుల్లో విచారణ చేసి మీకు తగు న్యాయం చేయబడును.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదుపరి మొట్ట మొదటిగా అత్యధిక వయోవృద్ధుల కేసులను పరిష్కారం చేసిన ఘనత నల్లగొండ సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ మాత్రమే దక్కింది. రాష్ట్ర ప్రభుత్వంచే రవీంద్రభారతిలో ప్రథమ బహుమతి పొందిన ఘనత నల్లగొండ సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ కు దక్కినది. ట్రిబ్యునల్ తీర్పులను వెంటనే అమలు చేయాల్సిన పోలీసు వారు సంబంధిత మండల అధికారులు చొరవ ఆశించినంతగా లేదు. అత్యధిక కేసులు పరిష్కారం చేసిన ఘనత నల్లగొండ సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కు దక్కినది. ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పులను అమలు పరచడంలో అధికారుల నిర్లక్ష్యం కనబడుతున్నది. తల్లిదండ్రుల మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం మరియు నియమాల క్రింద న్యాయం కోరుతూ సీనియర్ సిటిజన్స్ ట్రిబనల్స్ నందు నమోదు చేయబడుతున్న పిటిషన్స్ పై ఇరు వర్గాలకు వెంటనే నోటీసులు పంపి, ఇరువర్గాల వాదనలు విని వారు సమర్పించిన డాక్యుమెంటులను పరిశీలన చేసి,మరియు సత్వర పరిష్కరించడానికి నిరంతర పర్యవేక్షణ కలెక్టర్ గారు చేస్తున్నారు. వారంలో ఒకరోజు వయోవృద్ధులకు వికలాంగుల ప్రత్యేక ప్రజావాణి కూడా నడిపిస్తున్నారు. వయోవృద్ధులకు సులభంగా సహాయం అందించడానికి ప్రత్యేకమైన ఒక ఉచిత సహాయక కేంద్రం (14567 ఎల్డర్ లైన్) ఏర్పాటు చేయడం జరిగింది.అలాంటివి మరి ఎన్నో అవసరాలకు తగ్గ వ్యవస్థలను మరియు సంస్థలను ఏర్పాటు చేయడానికి కృషి జరుగుతున్నది. వయోవృద్ధులకు ఈ చట్టం పట్ల అవగాహన లేకపోవడం మరియు చట్టం యొక్క నిబంధనల గురించి తెలియకపోవడం వలన ఎన్నో సమస్యలతో నిస్సహాయంగా బాధపడుతున్నారు.ఈ సవాలును ఎదురుకోవడానికి వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఈ చట్టాన్ని మరియు దీని నియమాలను ఎప్పుడు కప్పుడు గ్రామస్థాయిలో అంగన్వాడి,రెవెన్యూ, మరియు పోలీసులచే విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ప్రతి పోలీస్ స్టేషన్లో ఒక %ూూ×% స్థాయి అధికారులు నియమించి. మూడు నెలలకు ఒక మారు ప్రతి గ్రామంలో గ్రామ సభలు పెట్టి వయోవృద్ధుల సమస్యలు తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నది. వయోవృద్ధుల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే విచారణ జరపాలి. తమ పోలీస్ స్టేషన్కు వచ్చిన కేసులకు కౌన్సిలింగ్ ఇచ్చి అక్కడ పరిష్కారం కాని పక్షంలో వెంటనే ఈ కేసును తమ పరిధిలోని సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కు అప్పగించాల్సిన బాధ్యత వారి పైన ఉన్నది. ఈ చట్టం గురించి గ్రామాల్లోని పెద్ద మనుషులు పుర ప్రముఖులు యువకులు వయోవృద్ధులను చైతన్య ఫలితాలు అవసరం వారికి ఏదైనా సమస్య వచ్చినప్పుడు మీరు దగ్గరుండి టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వారి సమస్యను మాకు తెలియజేయగలరు.

ఇట్లు
మీ శ్రేయోభిలాషి

**మాదగోని బిక్షపతి**
ట్రిబ్యునల్ కౌన్సిల్ మెంబర్, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కార్యాలయం నల్లగొండ సెల్ నెంబర్ 9948671317

# ఐటిడిఏ పీవో కు పూలమొక్కను అందించిన సబ్ కలెక్టర్



**అక్షర కలం/ భద్రాచలం:**

భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రీణాల్ శ్రేష్ట భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ను ఐటిడిఏ కార్యాలయంలోని పిఓ చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నాడు ఐటీడీఏ కార్యాలయంలోని పి ఓ ఛాంబర్ లో పిఓను కలిసి గిరిజన గ్రామాలకు సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలుతీరును చర్చించి సబ్ కలెక్టర్కు పిఓ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఆదివాసి గిరిజనులు యొక్క భూ సమస్యలు మరియు వారి పంట పొలాలకు రెవెన్యూ సమస్యలు, కోర్టు కేసులు త్వరితగతిన పరిష్కరించి గిరిజనులకు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని ఐటిడిఏ పిఓ. సబ్ కలెక్టర్ కు సూచించారు.

# ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

-వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ .



**అక్షర కలం, కొండమల్లెపల్లి.**

ప్రతి ఒక్కరు వేంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం కొండమల్లెపల్లి మండలం గౌరికుంట తండాలో వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రారంభోత్సవం కార్యక్రమంలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలమర్చుకోవాలని అని ఆయన అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులసిరామ్, మాజీ సర్పంచ్ రమావత్ దీప్ల నాయక్,రమావత్ రమేష్,రమావత్ కృష్ణ,పెద్దిశెట్టి సత్యం, వెంకటయ్య,శివ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు అందజేత.



**అక్షర కలం, కొండమల్లేపల్లి.**

చిన్న అడిచర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో దాతలు ఇంద్రకంటి వినయ్ కుమార్ రెడ్డి 50 మంది విద్యార్థులకు టై బెల్టులు విరాళంగా అందజేయడం జరిగింది అదేవిధంగా పోతురాజు వెంకటేశ్వర్లు పాఠశాలకు బీరువాను అందించడం జరిగింది. మూడవత్ శంకర్ పాఠశాలకు ప్లాస్టిక్ కుర్చీలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దాత పిల్లి మల్లేష్ గతంలో విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైయర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల విద్యాధికారి రమావత్ నాగేశ్వరరావు పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలియజేసి విద్యార్థిని విద్యార్థులకు టై బెల్టులు మరియు ఉచిత యూనిఫామ్ ను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటయ్య అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ నీల స్వరాజ్యలక్ష్మి రాజేష్ ఉపాధ్యాయులు రవికుమార్ మరియు తులసి టీచర్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి పరామర్శ

**ములుగు జిల్లా ప్రతినిధి( అక్షర కలం ) ఆగస్టు 6 :**

గణపురం మండలం మైలారం గ్రామ శాఖ అధ్యక్షుడు గాదె శేఖర్ కుమార్తె మనస్విని శస్త్ర చికిత్స అనంతరం కోలుకుంటున్న ఆమెను మరియు చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని మాధవరావుపల్లి గ్రామ వాస్తవ్యులు రాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలికి శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద కోలుకుంటున్న వారిని పరామర్శించి,ధైర్యం చెప్పిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి .అనంతరం బుద్దారం గ్రామ వాస్తవ్యులు కీ.శే బీనబోయిన రామకృష్ణ గారు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారువారి వెంట



మండల మరియు గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంగపేటలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మిక తనిఖీ



**అక్షర కలం / అశ్వారావుపేట :**



ములకలపల్లి మండల పరిధిలోని మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామంలోని అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను మరియు ఇతర ఆహార పదార్థం నిల్వలను పరిశీలించారు. సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు? గర్భిణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలలో రక్తహీనత లేకుండా చూడాలని, వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు, పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు మరియు పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నామని కలెక్టర్ దృష్టికి అంగన్వాడీ సిబ్బంది తీసుకురాగా, వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి, విద్యార్థుల పుస్తక పఠనం మరియు చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి ముచ్చటించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పెన్నులు బహుకరించారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం, చదువు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవిధంగా పాఠశాల వసతులు, భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు. రోజువారి మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశాలకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు. మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు, ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఔషధ నిల్వలు రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగంలో రోగులకు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహశీల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్వాడి టీచర్ సుజాత మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

-ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు

-కలెక్టరేట్ ఎదుట వంట కార్మికుల ధర్నా

**అక్షర కలం/ ఖమ్మం అర్బన్:**




ఖమ్మం అర్బన్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు -నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం -వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా బుధవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద ఉన్న ధర్నాచౌక్లో నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన -పథకంలో పనిచేస్తున్న వంట కార్మికులకు సకాలంలో బిల్లులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అరకొరగా పెరిగిన మెస్ ఛార్జీలతో విద్యార్థులకు పోషక ఆహారం అందించడం ఎలా సాధ్యమవుతుందన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, ఈఎస్ఐ, "పిఎఫ్, పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వంట కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర -మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ గత డిసెంబర్ నెల -నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులు, వేతనాలు, అల్పాహార బిల్లులు, కోడిగుడ్ల బిల్లులను తక్షణమే చెల్లించాలన్నారు. కార్మికులకు వంట గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. వంట కార్మికులకు ప్రతి నెల గ్రీన్ చానల్ లేదా పిఎఫ్ఎంఎస్ ద్వారా బడ్జెట్ రిలీజ్ చేసి నేరుగా కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దండు ఆదినారాయణ, -ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మి నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి గుండెపంగు మల్లేష్, సంఘం జిల్లా కమిటీ సభ్యులు పిల్లి భాస్కర్, నాయకులు రామారావు, నాగరాజు, రంజాన్బీ, పిల్లి బుచ్చాలు, వెంకటేశ్వరరావు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ -నాయకురాలు కుంట వెంకమ్మ, మహదేవ లక్ష్మి, కృష్ణకుమారి, నెల్లూరు కోటమ్మ, నందిని, సూరమ్మ, రాజమ్మ, తెల్లా రాణి, కనకమ్మ, -మరియమ్మ, సీత, సత్యావతి, నాగలక్ష్మి, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఉరుమడ్ల గ్రామంలో పలువురు కుటుంబాలను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి





**చిట్యాల : అక్షర కలం**

ఉరుమడ్ల గ్రామానికి చెందిన కుంభం నారాయణ గారు నేడు స్వర్గస్థులైనారు. అలాగే ఇటీవల గ్రామానికి చెందిన బెలిజ రాములు గారి కూమారుడు బెలిజ శివ సాయు,గుండగోని నరేష్ లు మరణించగా వారి కుటుంబ సభ్యులను నేడు పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారుఈ కార్యక్రమమంలో వారి వెంట మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకు సైదులు, మాజీ %వీుజ% పోలగోని స్వామి ,సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, జనపాల శ్రీను, మర్రి రమేష్, కురుపటి లింగయ్య పాకాల దినేష్, ఉయ్యాల నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు .

# డ్వాక్రా పొదుపు డబ్బులు ఇప్పించాలని ఎంపీడీవోకు వినతి



**అక్షర కలం / అశ్వారావుపేట :**

డ్వాక్రా గ్రూపులో పొదుపు డబ్బులు ఇప్పించాలని కోరుతూ స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ చెందిన మహిళలు ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. అశ్వారావుపేట లోని గాంధీ బొమ్మ సెంటర్ కు చెందిన తడికమళ్ళ కుమారి, తొంటెపు మీనా, గుమ్మడి తౌడమ్మ, తొంటెపు పద్మజ అనువారు సాయి శ్వేత డ్వాక్రా గ్రూపులో సభ్యులుగా ఉండి తీసుకున్న లోన్లు అన్ని చెల్లించి గ్రూపు నుంచి బయటకు వచ్చినప్పటికీ ఐదు సంవత్సరాల నుండి తమ పొదుపు డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎన్నిసార్లు బ్యాంకుల చుట్టూ, గ్రామ దీపిక చుట్టూ, వెలుగు ఆఫీస్ చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేకపోయిందని, సమాధానం చెప్పేవారు కూడా లేరని తమ పొదుపు డబ్బులు వెంటనే ఇప్పించాలని స్థానిక ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా 60 సంవత్సరాలు పూర్తి అయినందున తొంటెపు నాగమణి అనే మహిళను గ్రూపు నుంచి తొలగించి పది సంవత్సరాల పూర్తయినప్పటికీ ఆ వృద్ధురాలికి రావలసిన పదిహేను వేల రూపాయలు పొదుపు డబ్బులను కూడా ఇప్పించలేదని, ఆ వృద్ధురాలు పొదుపు డబ్బులు కోసం తిరిగి తిరిగి అలసిపోయిందని ఆమె పొదుపు డబ్బులు కూడా ఇప్పించాలని మహిళలు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. వెంటనే తగు చర్యలు తీసుకొని మా డబ్బులు మాకు ఇప్పించాలని సదరు మహిళలు కోరుతున్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించినా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.....



**చిట్యాల: (అక్షర కలం ప్రతినిధి) :**

చిట్యాల పట్టణంలోని సామ పాపిరెడ్డి గార్డెన్స్ లో ఉరుమడ్ల గ్రామానికి చెందిన సాగర్ల లింగస్వామి కుమార్తె పావని- మధు యాదవ్ గార్ల వివాహా కార్యక్రమానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించినా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

# ఆచార్య ప్రొపెసర్ కొత్త పల్లి జయశంకర్ సార్ తెలంగాణ జాతి పిత



**ములుగు జిల్లా ప్రతినిధి ( అక్షర కలం) ఆగస్టు 6 :**

తెలంగాణ జాతి గర్వించదగ్గ వ్యక్తి ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ అని ఆయన జీవితం ఆదర్శనీయమని పంచాయతీరాజ్ శాఖ అధికారీ అజయ్ కుమార్ సార్ తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ కార్యనిర్వహక అధికారి అజయ్ కుమార్ అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారుల సమక్షంలో ఘనంగా నిర్వర్తించారు.ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు హాజరైనారు ఈ కార్యక్రమంలో పిఆర్ ఇంజనీర్ శాఖ అధికారి వి అజయ్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హార్టికల్చర్ జిల్లా అధికారి డి. సంజీవరావు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ 1934 ఆగస్టు ఆరో తారీఖు నాడు ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో జన్మించి బాల్యం నుండే మేదో శక్తితో ఎదిగి ఉన్నత చదువులు చదివి యూనివర్సిటీలలో ఉన్నత బాధ్యతలు అధిరోహించి కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నారని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఇప్పుడ బ్రతికున్నట్లయితే ఎంతో సంతోషపడే వారిని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ మలుగు జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ డి రాజు బి వెంకటేశ్వర్లు జి లక్ష్మణ్ శివకుమార్ కరిష్మా లక్ష్మీనారాయణ రమేష్ సురేష్ సమ్మయ్య అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నేతకు సంతాపం తెలిపిన మంత్రి పొంగులేటి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బొల్లోజు అయోధ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. ప్రజా హక్కుల కోసం నిబద్ధతతో పోరాడిన కమ్యూనిస్టు యోధుడిగా అయోధ్య ఎప్పటికీ గుర్తుండిపోతారని పేర్కొన్నారు. ఆయన మృతి వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు అని భావిస్తూ, కుటుంబ సభ్యులకు, సీపీఐ నాయకత్వానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వచ్చే ఏడాదికి రూ.300 బిలియన్ డాలర్ల ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ లక్ష్యాన్ని సాధిస్తారా..?

**అందుకు ఎదురవుతున్న సవాళ్లేంటి..? కేంద్రం అనుసరిస్తున్న ప్రణాళికలు ఏంటి..?**

**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం: దేశీయంగా ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను 300 బిలియన్ల డాలర్ల ( రూ.25 లక్షల కోట్ల) గరిష్టానికి చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం లోక్ సభలో ప్రశ్నించారు. సవాళ్లను అధిగమించేందుకు.. ఎలాంటి ప్రణాళికను అనుసరిస్తున్నారని అడిగారు. దీనికి కేంద్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ( ఐటీ ), ఎలక్ట్రానిక్స్ శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానమిచ్చారు.2014-15లో ఎలక్ట్రానిక్ గూడ్స్ ఉత్పత్తులు రూ.1.9 లక్షల కోట్లు గా ఉన్నాయని, 2024-25 నాటికి రూ.11.3 లక్షల కోట్లకు చేరాయని, ఆరు రెట్లు పెరిగినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. 2014-15 నుంచి 2024-25 దాకా రూ. 3.3 లక్షల కోట్లకు ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల ఎగుమతి చేరిందని, 8 రెట్లకు పెరిగినట్లు పేర్కొన్నారు. గతంలో దేశంలో రెండు మొబైళ్ల తయారీ పరిశ్రమలు ఉండగా.. ఈ ఏడాదికి 300 యూనిట్లకు చేరాయని, సగటున మొబైల్ ఫోన్ల ఉత్పత్తి రూ.5.5 లక్షల కోట్లకు చేరిందని వివరించారు.మొబైల్ ఫోన్ల ఎగుమతి రూ. 2 లక్షల కోట్లకు చేరిందని.. ఇది 127% రెట్టింపును అందుకుందని తెలిపారు. దేశీయంగా తయారీని పెంచడానికి.. వ్యూహాత్మక కార్యక్రమాలు చేపడుతున్నట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ఐటీ హార్డ్ వేర్ కోసం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు, ఎలక్ట్రానిక్ భాగాలు, సెమీ కండక్టర్ల తయారీని ప్రోత్సహించే పథకం, మేక్ ఇన్ ఇండియాకు ప్రాధాన్యత, ప్రాథమిక కస్టమ్ సుంకం పై మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. వంద శాతం ఎఫ్ డీఐ ని అనుమతించి.. దేశంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళుతున్నట్లు కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

# పారిశ్రామిక పార్కులకు ఆర్థిక సహాయం అందించండి

**ప్రతి నియోజకవర్గంలో పార్కులు ఏర్పాటు చేస్తున్నాం**

**కేంద్ర మంత్రి జితేంద్ర మాంజిని కలిసి విజ్ఞప్తి చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





తెలంగాణ రాష్ట్రం %మీావీజు% (మైక్రో, చిన్న మరియు మధ్యతరః పరిశ్రమల)రంగ అభివృద్ధిలో మరో అడుగు ముందుకు వేస్తోంది, రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు రెండు కొత్త %మీావీజు% పార్కులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కేంద్ర %మీావీజు% మంత్రి జితన్ రామ్ మాంజీ కి వివరించారు. బుధవారం ఉదయం ఢిల్లీలో కేంద్ర మంత్రిని డిప్యూటీ సీఎం తో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ మల్లు రవి , కలిసి విజ్ఞప్తి చేసి లేఖను అందించారు. %మీావీజు% రంగం సమగ్ర ఆర్థిక ప్రగతికి కీలక క్షేత్రంగా మారుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున, ఖమ్మం జిల్లా మధిర మండలంలోని యెండపల్లి, ఎర్రుపాలెం మండలంలోని రె మిడిచర్ల గ్రామాల్లో %మీావీజు% పార్కులను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాం, వరుసగా 85 ఎకరాలు మరియు 60 ఎకరాల్లో ఈ పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికివివరించారు. జాతీయ రహదారి 65 (హైదరాబాద్%-%విజయవాడ కారిడార్)కు సమీపంలో ఉండటంతో, వీటి భౌగోలిక స్థానం వ్యూహాత్మకంగా ఉంది. సమీప పట్టణాలు, రైల్వే నెట్వర్క్లు, పోర్టులతో అనుసంధానం ఉందనీ తెలిపారు. ఈ పార్కుల అభివృద్ధి ద్వారా ఆ ప్రాంత యువతకు, ముఖ్యంగా ఎస్సీ వర్గాలకు చెందిన యువతకు పారిశ్రామిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. ఈ పార్కులు వివిధ తయారీ రంగాలకు అనుకూలంగా అభివృద్ధి చేయబడి, కనీసం 5,000 ప్రత్యక్ష మరియు 15,000 పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించగలవనే అంచనాలతో ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం కేంద్ర మంత్రికి వివరించారు.%మీావీజు-జణూ% పథకం కింద ఈ పార్కుల అభివృద్ధికి ఆర్థిక సహాయానికి ప్రాజెక్ట్ ప్రతిపాదనలు పంపించేందుకు ముందస్తు అనుమతి ఇవ్వాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం లేఖల కోరింది.తెలంగాణలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక %మీావీజు% పార్క్ %-% రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదన%మీావీజు-జణూ% పథకం కింద కేంద్ర నుంచి ఆర్థిక సహాయం ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర మంత్రికి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం %మీావీజు% రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతిష్టాత్మక ప్రణాళికను రూపొందించింది. రాష్ట్రంలోని ప్రతి ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో (మొత్తం 119) చిన్న స్థాయి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీలతో కూడిన %మీావీజు% పార్క్ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందనీ, ఈ పార్కులు, చిన్న స్థాయి పారిశ్రామిక సంస్థలు తమ వ్యాపారాలను ప్రారంభించి, నడిపించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని అందించనున్నాయి అని కేంద్రమంత్రికి తెలిపారు.ఈ %మీావీజు% పార్కుల్లో హాస్టళ్లు, కిచెన్లు, టాయిలెట్లు, టెస్టింగ్ సెంటర్లు, ఇతర సాధారణ వసతులు ఉంటాయి. వ్యాపార అభివృద్ధి, ఉత్పత్తి ఆవిష్కరణ, మార్కెట్ వ్యూహం వంటి సేవలు అందుబాటులో ఉంటాయి. మహిళా ప్రాధాన్యత గల సంస్థలకు ప్రోత్సాహంగా స్త్రీనిధి పథకం ద్వారా రుణాల మద్దతు కూడా ఇవ్వనున్నామని కేంద్రమంత్రికి వివరించారు. దీని ద్వారా మహిళల ఆధ్వర్యంలోని సంస్థలు బలోపేతం కావడంతోపాటు, జీవనోపాధి అవకాశాలు విస్తరించనున్నాయి. ప్రస్తుతం %మీావీజు-జణూ% పథకం కింద తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే 25 ప్రాజెక్టులను కేంద్ర %మీావీజు% మంత్రిత్వశాఖ సహకారంతో అమలు చేస్తోంది. వీటిలో ఇండస్ట్రియల్ పార్కులు, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సులు, కామన్ ఫెసిలిటీ సెంటర్లు (%జఖీజం%) ఉన్నాయి. ఇవి రాష్ట్రంలో %మీావీజు% వ్యవస్థను బలంగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.ఈ క్రమంలో, తెలంగాణ రాష్ట్రం కేంద్ర %మీావీజు% మంత్రిత్వశాఖ మద్దతుతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రత్యేకంగా %మీావీజు% పార్కులను నెలకొల్పడానికి సంబంధిత పథకాల ద్వారా ఆర్థిక సహాయం కోరుతోంది. ఈ ప్రయోజనాత్మక కార్యక్రమాల ద్వారా భారతదేశం లక్ష్యంగా పెట్టుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా తెలంగాణ రాష్ట్రం కీలక భాగస్వామిగా నిలుస్తుందనే నమ్మకాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర మంత్రి ఎదుట వ్యక్తం చేశారు.

# ఇజ్రాయిల్ ఉత్పత్తులను బహిష్కరిద్దాం..

**పాలస్తీనాపై ఇజ్రాయిల్ అమానవీయ దాడులను వెంటనే ఆపివేయాలి..**

**భారత రాయబారిని తక్షణమే వెనక్కి తీసుకురావాలి..**

**రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి పిలుపు..**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



భారతదేశంలో ఇజ్రాయిల్ ఉత్పత్తులను బహిష్కరిద్దామని పాలస్తీనాపై ఇజ్రా యిల్ అమానవీయ దాడులను వెంటనే ఆపివేయాలని, రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి డిమాండ్ చేశారు.. బుధవారం ఖమ్మ%శీ% జిల్లా కేంద్రంలోని ఆర్.పి.వి. సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇజ్రాయిల్ లో భారత రాయబారిని తక్షణమే వెనక్కి తీసుకురావాలని, అదేవిధంగా ఇజ్రాయిల్ రాయబారి కూడా ఇక్కడినుంచి పంపించి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ ఉత్పత్తులను భారతదేశంలో దిగుమతి చేసుకోరాదని ఆయన అన్నారు.. భారతదేశము ఇజ్రాయిల్ నుండి ఆయుధాలను కొనుగోలు చేయరాదని, భారత ఆహార ఉత్పత్తులను ఇజ్రాయిల్ కు ఎగుమతి చేయరాదనీ కోరారు.. పశ్చిమాసియా ప్రాంతంలోని పాలస్తీనా పైన గత కొన్ని సంవత్సరాల నుండి యుద్ధం చేస్తూవేల మంది ప్రజల ప్రాణాలను బలిగొంటున్నదన్నారు...కనీస యుద్ధ నియమ నిబంధనలను పాటించకుండా విచక్షణా రహితంగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ దేశం బాంబుల వర్షం కురిపిస్తున్నదనిలి ఇది సరికాదని ఆయన అన్నారు.గాజా ప్రాంతం పైన దుర్మార్గమైన పద్ధతుల్లో ఇజ్రాయిల్ యుద్ధ%శీ% చేస్తున్నదని, యుద్ధం చేయడమే సరికాదని అన్నారు..గాజాలోని పాఠశాలల పైన, హాస్పిటల్స్ పైన పౌర సముదాయాల పైన, ప్రజలకు ఆహారాన్ని అందించే రేషన్ షాపుల పైన ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో చేస్తున్న దాడులను తమ ఆర్ పి వి సంస్థ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. ఈ దాడుల్లో వేలమంది పాలస్తీనా పౌరులు, పసిపిల్లలు, మహిళలు వృద్ధులు చనిపోతున్నా కూడా ఇజ్రాయిల్ కు కనికరం లేక పోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే ఇజ్రాయిల్ యుద్ధం వలన సుమారు 90,000 మంది పాలస్తీనా పౌరులు చనిపోయినట్లు అంతర్జాతీయ సంస్థలు. ప్రకటించాయన్నారు. ఇందులో సుమారు 20వేల మంది పసిపిల్లలు ఉండడం బాధాకర మన్నారు...అమెరికా అండదండలతో మొత్తం గాజా ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలని ఇజ్రాయిల్ కుయుక్తులు పన్నుతున్నదని ఆయన ఆరోపించారు. గాజా నుంచి పాలస్తీనా ప్రజలందరూ కూడా వెళ్లిపోవాలంటూ చేస్తున్న ఆజ్ఞల పట్ల %్రాం% ఖండిస్తుందన్నారు. గాజా ప్రజలకు బయటి ప్రాంతాల నుండి అందుతున్న సహాయ సహకారాలను ఇజ్రాయిల్ దుర్మార్గంగా అడ్డుకుంటున్నదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. మంచినీరు, పాలు,ఇతర ఆహార పదార్థాలను గాజాలోనికి రాకుండా నియంత్రిస్తున్న ఇజ్రాయిల్ తీరు పట్ల తమ సంస్థ %్రాం% ఆగ్రహం వ్యక్తం చేస్తుందన్నారు. గాజా ప్రజలు కనీసం తాగడానికి నీరు కూడా లేకపోవాడతో దాహంతో చనిపోయేలా ఉన్న దుస్థితి కడు దయనీయమన్నారు.పసి పిల్లలకు పాలు, ఆహార పదార్థాలు అందక ఆకలితో అలమటిస్తూ..ఆస్తిపంజరాలుగా మారిపోతున్న తీరు కన్నీరు పెట్టిస్తుందన్నారు.గత రెండు సంవత్సరాల నుండి ఇజ్రాయిల్ ఇంత దుర్మార్గంగా అమానవీయ పద్ధతుల్లో పాలస్తీనా అలాగే గాజా ప్రాంతాలపైన దాడులకు పూనుకుంటుందని ఆయన విమర్శించారు..ఈ అమానవీయ యుద్ధాన్ని ప్రపంచంలో మానవత్వం ఉన్న ప్రతిఒక్కరూ నిరసించాలని ఆయన విజ్ఞప్తి.చేశారు.ఈ సమావేశంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మహమ్మద్ జహంగీర్, నేలకొండపల్లి మండల ఇంచార్జ్ సుభాని, పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ నజిరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు..

# మల్లంపల్లి మండలంలో తల్లి పాలు వారోత్సవాలు కార్యక్రమం

**ములుగు జిల్లా ప్రతినిధి ( అక్షర కలం) ఆగస్టు 6:**



ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ములుగు పరిధిలోని మల్లంపల్లి మండలం మల్లంపల్లి సర్కిల్లో తల్లిపాల వారోత్సవాలు జరపడం జరిగింది ఈ కార్యక్రమానికి ములుగు ప్రాజెక్ట్ సిడిపిఓ కే శిరీష మేడం గారు ముఖ్యఅతిథిగా వచ్చారు.ఈ కార్యక్రమం లో భాగంగా తల్లులు గర్భిణీల కు కౌన్సిలింగ్ ద్వారా తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టాలని చెప్పడం జరిగింది, తల్లిపాల ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది ,పిల్లలకు తల్లి పాలిచ్చే విధానం చూపించడం జరిగింది ప్రతి పిల్లవాడికి రెండు గంటలకు ఒకసారి పాలు పట్టాలని మరియు ఆరు నెలల వరకు కచ్చితంగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. తల్లిపాలు కాకుండా బిడ్డకు ఏమీ తాగించరాదు తినిపించరాదు ,తల్లిపాలు మొదటి ఆరు నెలలు బిడ్డకు సంపూర్ణ పోషకాహారము బిడ్డకు సరిపోను ప్రోటీన్లు విటమిన్స్ క్యాల్షియం నీరు మొదలైనవి పోషకాలు మరియు రోగనిరోధక శక్తి అందులో లభిస్తుంది .రోజుకు 8 నుండి పది సార్లు తల్లిపాలు బిడ్డకు పట్టాలి , తక్కువ బరువున్న బిడ్డకు ప్రతి రెండు గంటలకు తల్లిపాలు పట్టాలి ఒక్క రొమ్ము పూర్తిగా త్రాగాక రెండో రొమ్ము పట్టాలి ముందు వచ్చే పాలు పల్చగా తక్కువ పోషకాలతో ఉంటాయి తర్వాత పాలు చిక్కగా ఉండి ఎక్కువ పోషకాలతో ఉంటాయి పాలు త్రాగేపుడు గుట్కా వేస్తుంది గమనించాలి బిడ్డ ఆకలి సౌలభ్యాలను అవసరాన్ని గుర్తించి పాలు త్రాగించాలి. తల్లిపాలు చీకలేని బిడ్డ మరియు తక్కువ బరువుతో ఉన్నవారికి రొమ్ము పాలు గిన్నెలోకి పిండి చెంచాలో తాగించాలి తాగిన తరువాత బుజం పైన వేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ ఓ హనమంతరావుగారు మరియు ములుగు ప్రాజెక్ట్ సూపర్వైజర్స్ కమరున్నిసాబేగం, సరస్వతి, రమాదేవి, అనంతలక్ష్మి, కావ్య ,కళావతి మరియు అంగన్వాడి టీచర్స్ అందరూ హాజరు అయ్యారు.



అక్షర కలం
APTELRNI No. 2009/27246

# తెలంగాణ శాసన సభ ప్రాంగణంలో ప్రొపెసర్ జయశంకర్ గారి జయంతి.....



హైదరాబాద్ : అక్షర కలం

తెలంగాణ జాతిపిత ప్రొపెసర్ జయశంకర్ గారి జయంతి సందర్భంగా తెలంగాణ శాసన సభ ప్రాంగణంలో జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి , తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా జీవించిన మహోన్నత వ్యక్తి ప్రొపెసర్ జయశంకర్ గారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే త్యాగం చేసారని వివరించారు. మన నీళ్లు మనకు, మన ఉద్యోగాలు మనకు అని గర్జించిన ధీశాలి ఆయన అని తెలిపారు. తెలంగాణ ఆవశ్యకతను యువతకు అర్థం అయ్యేలా రచనలు చేసి , రాష్ట్ర సాధన ఉద్యమానికి ఊపిరిగా నిలిచారని చెప్పారు. జయశంకర్ గారి జీవితం నేటి యువతకు ఆదర్శమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వారి సేవలను గుర్తించి, వారి పేరుని భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ యూనివర్సిటికీ పెట్టి గౌరవించుకున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహాచార్యులు , శాసన సభ మరియు శాసన మండలి ఉద్యోగులు , చైర్మన్ పేషీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య ప్రో.కొత్తపల్లి జయ శంకర్ సార్ జయంతి వేడుకలు...






నల్గొండ :(అక్షర కలం ప్రతినిధి):

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారి చూచనల మేరకు ఆచార్య ప్రో.కొత్తపల్లి జయ శంకర్ సార్ గారి జయంతి సందర్భంగా అడిషనల్ ఎస్పీ రమేష్ గారు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త,తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎనలేని కృషి చేశాడని అన్నారు.ఆయన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి చేసిన కృషి సేవలు మరువలేనివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డీఎస్పీ రవి,ఏ.ఆర్.ఎస్.ఐ చిన్న బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో అప్రకటిత విద్యుత్ కోతలు.. నివారించాలంటున్న ప్రజలు....

అక్షర కలం / అశ్వారావుపేట :

పట్టణంలో అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యుత్తు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఎదురవుతుందని, వారంలో రెండు మూడుసార్లు ప్రకటిత విద్యుత్ కోత ఉంటే, మరిన్నిసార్లు అప్రకటిత విద్యుత్ కోత ఉంటుందని, కనీసం ముందుగా సమాచారం ఇచ్చి విద్యుత్ కోత వేస్తే బాగుంటుందని, కానీ సమయం సందర్భం లేకుండా విద్యుత్ పోతుందని, దానికి తోడు అశ్వారావుపేట పట్టణంలో రోడ్లు పనులు నిమిత్తం అనేకసార్లు విద్యుత్తు తీసేస్తున్నారని, దీంతో ప్రజల అనేక రకాల పనులకు అసౌకర్యం కలుగుతుందని ప్రజలు వాపోతున్నారు. నిత్యం ఏదో ఒక పనుల మీద అనేక ప్రభుత్వ కార్యాలయాల వద్ద పనుల కోసం వేచి చూస్తున్న ప్రజలకు సమయం వృధా అవుతుంది తప్ప పనులు కావడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు దీనిపై ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి అప్రకటిత విద్యుత్ కోతలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి

## సైబర్ సైబర్ జాగారుకత దివాస్ దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు...





నల్గొండ :(అక్షర కలం ప్రతినిధి ):

ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువగా విద్యావంతులే సైబర్ నేరగాళ్లు బారిన పడి అనేక మోసాలకు గురవుతున్న తరుణంలో వారి బారిన పడకుండా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడమే ఉత్తమ మార్గం అని సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ గారు అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఆడిషనల్ ఎస్పీ రమేష్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ గార్ల ఆధ్వర్యంలో సైబర్ జాగారుకత దివాస్ సందర్భంగా బుధవారం నల్లగొండ పట్టణం పోలీసు ఆడిటోరియం లో ప్రగతి కళాశాల విద్యార్థుల కు, సైబర్ అవేర్నెస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ..కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్తగా ఉండాలని అన్నారు. చదువుకున్న విద్యార్దులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉంటే తన చుట్టూ పరిసరాల్లో ఉన్న ప్రజలకు,వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తద్వారా సైబర్ మోసాలు నిరోధించవచ్చునని, సైబర్ నేరగాళ్లు ప్రజలనూ మోసం చేస్తున్న విధానాన్ని కళాశాల యువతకు తెలియజేశారు. ప్రస్తుత కాలం లో జరుగుతున్న నేరాలు అయిన పీఎం కిసాన్ యోజన అంటూ %ఞాఖ ఖీ×ాజూ ష్టఖ్ఝఖజూజూ% లో ఫార్వర్డ్ చేస్తున్నారు,ఈ %ఖజూని టఱశ్రీవ% ఓపెన్ చేస్తే ఫోన్ హ్యాక్ కు గురి అయి డబ్బులు పోయే అవకాశం ఉంటుంది, అలాగే జంప్డ్ డిపాజిట్ స్కీం, డిజిటల్ అరెస్టు, ఇన్వెస్ట్మెంట్ ప్రాడ్, సైబర్ బుల్లింగ్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.మన ఆశ, అత్యాశ లే సైబర్ నేరగాళ్ల పెట్టుబడి అని, డబ్బులు ఎవ్వరు ఉరికే ఇవ్వరు అనే విషయాన్నీ ప్రజలు గ్రహించాలని అన్నారు. అలాగే బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని ఇట్టి విషయాలు యువత కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అంటూ ఏదైనా ప్రభుత్వ శాఖ వారు అని ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడిగితే చెప్పవద్దు అని అలాంటి వారు ఓటీపి అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ ఎమ్ ఎస్ ఈ మెయిల్స్ ద్వారా గాని, వాట్సాప్ ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ వారు తక్షణమే స్పందిస్తారు. తద్వారా పోయిన డబ్బులు రికవరీ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమ%శీ% లో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి సైబర్ క్రైమ్ ఎస్.ఐ విష్ణు,,2 టౌన్ ఎస్.ఐ సైదులు, సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ రియాజ్,కానిస్టేబుల్ మోక్షిడ్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ సమావేశం మందిరంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి....

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్....





సూర్యాపేట :(అక్షర కలం ప్రతినిధి):

తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్తగా, రాష్ట్ర ఏర్పాటుకు నాయకత్వం వహించి ప్రజలను, నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి మన నీళ్లు, నిధులు,నియామకాలు మనకే కావాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ ఎంతో కీలక పాత్ర పోషించారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశానికి 1947 లో స్వతంత్రం వచ్చినప్పటికి తెలంగాణ నిజాం పాలనలో ఉందని తదుపరి అన్యాయాలను ఎదిరించేందుకు పోరాటాల ద్వారా, సాహిత్యం ద్వారా ప్రజలకి వారి హక్కులు తెలిసేలా చేశారని, మన ప్రాంతానికి చెందిన వారికే ఉద్యోగాలు వస్తే ప్రాంతం తో పాటు, దేశం అభివృద్ధి చెందుతుందని భావించి ఉద్యోగాల కోసం ప్రజల తరుపున ఎంతగానోపోరాడారని, వారిని స్ఫూర్తి గా తీసుకొని ప్రతి ఉద్యోగి బాధ్యతగా భావించి ప్రజలకు సేవ చేయాలని జిల్లాలో అభివృద్ధి పనులు,విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ శాఖల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొనిరావాలని అన్నారు. ఉద్యోగులు అర్హత ఉన్నవారికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టి భాద్యతగా భావించి కృషి చేయాలని, వెనుకబడిన వారిని అభివృద్ధి చేసి సమాజంలో స్థిర మార్పు తీసుకొచ్చేందుకు ఉద్యోగులందరూ ఒక బృందంగా ఏర్పడి సూర్యాపేట జిల్లాని రాష్ట్రంతో పాటు, దేశంలోనే ముందంజలో ఉంచాలని అన్నారు. ఈ సాంకేతిక యుగంలో ఉద్యోగులు నైపుణ్యాలను అప్డేట్ చేసుకొని ప్రజలకు నిజాయితీగా సేవలు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ పి. రాంబాబు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ అత్యంత పురాతనమైన బెనారస్ యూనివర్సిటీలో చదువుకొని కాకతీయ యూనివర్సిటీకి వైస్ ఛాన్స్ లర్ గా పని చేశారని అన్నారు.1952 , 1969 అలాగే మలి తెలంగాణ ఉద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించారని, తెలంగాణ ప్రాంతానికి చెందిన నీళ్లు, నిధులు,నియమకాల కోసం ప్రజలందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో వారి కృషిని తెలంగాణ ప్రజలు మరవద్దని ఆ మహనీయుని జయంతి సందర్భంగా స్మరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వి.వి. అప్పారావు, డిటిడిఓ శంకర్,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరింటిండెంట్లు సాయి గౌడ్, సంతోష్ కిరణ్,శ్రీలత రెడ్డి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్... అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా అధికారులు స్మరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని రాష్ట్ర పండుగ లాగా నిర్వహిస్తున్నామని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని, తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శకంగా, వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉందని, స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, వారి ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, జిల్లా ఉపాధికల్పన అధికారిణి ఎన్. మాధవి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, సబ్ ట్రెజరీ అధికారి వేలాద్రి, వివిధ కార్యాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955